విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శుక్రవారం 27 సెప్టెంబరు 2024 8 పేజీలు

విశాఖ ఉక్కు పరిరక్షణకు
ఉద్యమమే శరణ్యం

ప్రజల్లో చైతన్యం నింపి వీధుల్లోకి తెద్దాం... అక్టోబర్ 1, 2, 3 తేదీలలో రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రాణ త్యాగాలు, పదవీ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిరక్షణకు ఉద్యమమే సరైన మార్గమని రౌండ్ టేబుల్ సమావేశం పిలుపునిచ్చింది. సభలు, సమావేశాల ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకవెళ్ళి విశాఖ ఉక్కును కాపాడుకోవడానికి వారిని వీధుల్లోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని సమావేశం అభిప్రాయపడింది. అదేవిధంగా అక్టోబర్ 1, 2, 3 తేదీలలో రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని నిర్ణయించింది. విశాఖ ఉక్కు కర్మాగారంపై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, ప్రైవేటీకరణ చేయాలనే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లోని వీఎస్‌కే హాలులో గురువారం రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఏఐటీయూసీ, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్‌కుమార్, దండా లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, సీఐటీయూ నగర కార్యదర్శి కె.శ్రీనివాసు, నల్లమడ రైతు సంఘం కార్యదర్శి కొల్లా రాజమోహన్, ఏఐకేఎస్(సీపీఎం) జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్, ఏఐఎఫ్‌టీయూ న్యూ జిల్లా కార్యదర్శి కూరపాటి కోటయ్య, ఏఐకేఎస్(సీపీఐ) జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీ, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి చిష్టి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ వలి, ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కిరణ్, ఏరువాక రైతు సంఘం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు, కిసాన్ జిల్లా కార్యదర్శి -మిగతా 2 లో ...

వర్షాలతో నష్టపోయిన వారిని
ఆదుకోవాలి

సీపీఐ కృష్ణాజిల్లా కార్యదర్శి టి. తాతయ్య

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కృష్ణాజిల్లాలో భారీవర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను, ప్రజలను ఆదుకోవాలని కలెక్టర్ డీకె. బాలాజీని సీపిఐ కృష్ణా జిల్లా కార్యదర్శి టి. తాతయ్య కోరారు. కృష్ణాజిల్లాలో తుఫాన్ ప్రభావంతో అధిక వర్షాలు వచ్చి జిల్లాలోని రైతులను కదేలు చేసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా కృష్ణానదికి వరదలు రావడం, దీంతో పాటు బుడమేరు పోటెత్తడం అనేక డ్రైన్లు ఉప్పొంగాయి. ఫలితంగా తీర ప్రాంతాలు తడిసి ముద్దయినాయి. చెరువులు, డ్రైనులు, కాల్వలకు గండ్లు పడి పంటలు ముంపుకు గురయ్యాయి పలు గ్రామాలు మునిగిపోయాయి. అనేక పల్లెల రోడ్లు కోతకు గురికాగా, అనేక ఇళ్లు దెబ్బతిన్నాయి. నిర్వాసితులను రోజుల తరబడి పునరావాస కేంద్రాల్లో తలదాచుకునేలా చేశాయి. నీట మునిగిన పంటలు కుళ్ళిపోయాయి. భారీ వరదల వల్ల 16 మండలాల్లో 68 గ్రామాల్లో ప్రభావం చూపగా 2 లక్షల 37వేల మంది బాధితులుగా -మిగతా 2 లో ...

ఆగిఉన్న లారీని ఢీకొన్న కారు ఇద్దరి మృతి

వివరాలు 3 లో ...

హమాలీలకు ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించాలి

వివరాలు 8 లో ...

కేసుల్లో పురోగతి సాధించాలి

- కృష్ణా జిల్లా ఎస్పీ గంగాధరరావు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జిల్లా పోలీస్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం జిల్లా వ్యాప్తం గా ఉన్న పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించి పలు అంశాలపై దిశ నిర్దేశం చేసారు. స్నేహపూర్వక పోలీసింగ్ ప్రజలకు అందించి శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు అధికారులకు సూచించారు. కేసుల్లో పురోగతి సాధించడానికి నెలవారి నేర సమీక్ష, కేసుల్లో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌లో పురోగతి సాధించి బాధితులకు -మిగతా 2 లో ...

విట్ బాధితురాలి కుటుంబానికి
న్యాయం చేయాలి

విశాలాంధ్ర-తుళ్లూరు : విద్యార్థిని సాయి శ్రీయ కుటుంబానికి న్యాయం చేయాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు అమరావతిలోని విట్ యూనివర్సిటీ వద్ద గురువారం ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆందోళన చేపట్టారు. ఆ ఆందోళనలో శ్రీయ తల్లిదండ్రులు పాల్గొన్నారు. వారిని అడ్డుకునేందుకు యూనివర్సిటీ సిబ్బంది ప్రయత్నించగా కొంతమంది నాయకులు సిబ్బందిని తోసుకుని ముందుకు వెళ్ళారు. న్యాయం కావాలంటూ మృతురాలు సాయి శ్రీయ ఫొటోతో ఆందోళనకు దిగడంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి మాట్లాడుతూ సాయి శ్రియ 17వ తేదీన యూనివర్సిటీలో చనిపోవడం జరిగిందని, అయితే తమ కుమార్తె ఎందుకు చనిపోయిందని అడిగి తెలుసుకుందామని గత వారం రోజులుగా శ్రీయ తల్లిదండ్రులు ప్రయత్నం చేస్తుంటే విట్ యాజమాన్యం లోపలికి అనుమతి ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. జరిగిన సంఘటన గురించి తెలుసుకుందామని ప్రయత్నం చేస్తుంటే -మిగతా 2 లో ...

యూనివర్సిటీ వద్ద ఏఐఎస్ఎఫ్ ఆందోళన పాల్గొన్న తల్లిదండ్రులు

(మొదటి పేజీ తరువాయి)

విశాఖ ఉక్కు పరిరక్షణకు ఉద్యమమే శరణ్యం

శ్రీధర్ తదితరులు ప్రసంగించారు. వేలాది మంది పోరాట ఫలితంగా, 32 మంది విద్యార్థి, యువకుల ప్రాణ త్యాగాలతో, 64 మంది వామపక్ష ఎమ్మెల్యేలు, ఎంపీల పదవి త్యాగాలతో ఏర్పడిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణకు మోదీ ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి గనులు కేటాయించకుండా ఉన్న ఉద్యోగులను డిప్యుటేషన్ పేరుతో పంపించి వేస్తూ పరిశ్రమను నష్టాల్లోకి నెడుతున్నారని అన్నారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు పుప్పాల సత్యనారాయణ, గురుబ్రహ్మం, కృష్ణా మాస్టారు, మంగా శ్రీనివాసరావు, కూరాకుల రాంప్రసాద్, రాజు, జగన్నాథం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య తదితరులు పాల్గొన్నారు.

వర్షాలతో నష్టపోయిన వారిని ఆదుకోవాలి

మారారు. తుఫాను సృష్టించిన వరదలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. 48,550 హెక్టార్లలో పంటలు ముంపుకుగురయ్యాయి. వేలాది ఎకరాల పొలాలు నీటిలో రోజుల తరబడి ఉండటం వలన పంటలు కుళ్లిపోయాయి. ఒక్కొక్క ఎకరానికి రూ.30వేల నుండి రూ.50వేల వరకు ఖర్చుఅయిందని, ప్రధానంగా వరి, వేరుశనగ, చెరకు, మొక్కజొన్న, మినుములు, పండ్లతోటలు, పసుపు, కంద, అరటి, పట్టువంటి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల తరుపున, ప్రజల తరుపున ఈ చర్యలు తీసుకోవాలని కోరారు. ఆహారపంటలకు ఎకరానికి రూ. 50 వేలు, వాణిజ్య పంటలకు రూ.75 వేలు, ఉద్యాన పంటలకు లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలి. ఖరీఫ్ సీజన్లో తీసుకున్న రైతుల పంట రుణాలను మాఫీ చేయాలి. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి అన్ని అవకాశాలు కల్పించాలి. ఇళ్ళు కూలిపోయిన వారికి పక్కాఇళ్లు నిర్మించి ఇవ్వాలి. రెండు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలి. వరదల వల్ల గండ్లు పడిన కాల్వలకు, డ్రైన్లకు, చెరువులకు గండ్లుపూడ్చాలని, కరకట్టలను బలపరచాలని తెలిపారు. ఇ పంట నమోదుతో సంబందం లేకుండానే దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం కౌలురైతులకు చెల్లించాలని రైతులు, మరియు ప్రజల తరుపున వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని అన్నారు.

కేసుల్లో పురోగతి సాధించాలి

సత్వర న్యాయం అందించే దిశగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. గణేష్ చతుర్థిని పురస్కరించుకొని నిమజ్జనం కార్యక్రమాల్లో జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు నిర్వహించిన సిబ్బందిని ప్రత్యేకంగా ఎస్పీ అభినందించారు. అలాగే రాబోయే దసరా, దీపావళి పండుగలను దృష్టిలో ఉంచుకొని ఆర్గనైజర్స్‌తో శాంతి కమిటీలు ఏర్పాటు చేసి శక్తిపటాల ఊరేగింపు, నిర్వహణ సమయాల్లో ఎలాంటి అల్లర్లకు, కవ్వింపు చర్యలకు, అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. బందోబస్తు విధుల్లో పాల్గొనే సిబ్బంది తప్పనిసరిగా రైటిగేర్ ధరించి విధుల్లో పాల్గొనాలన్నారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని అనధికారికంగా బాణాసంచా తయారీ, నిల్వలు, రవాణా వంటి వాటిని నియంత్రించి ముదస్తు ప్రమాదాలను నిలువరించే దిశగా వారిపై కేసులు నమోదు చేయాలని, దానికి సంబంధించి సంబంధిత ఫైర్ డిపార్ట్మెంట్ నుంచి అనుమతులు తీసుకున్నవారి లిస్టు సేకరించాలన్నారు. తాత్కాలిక లైసెన్స్, ఎవరైతే తీసుకున్నారో వారి గృహాలను తనిఖీ చేసి అనధికారికంగా ఏదైనా మందుగుండు సామాగ్రి వారి ఇళ్లలో నిల్వ ఉంచారో లేదో తనిఖీ చేసి నిల్వలో ఉంటే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు.

విట్ బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలి

విట్ వీసీ కోటి రెడ్డి కనీసం స్పందించకపోవడం, లోపలికి అనుమతి ఇవ్వకపోవడం శోచనీయమని అన్నారు. యూనివర్సిటీలో భోజనం సరిగా లేదని విద్యార్థులు అనేక సార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. లక్షల్లో ఫీజులు కట్టించుకుని కనీసం మంచి భోజనం పెట్టె పరిస్థితి కూడా యూనివర్సిటీలో లేకపోవడం శోచనీయమని అన్నారు. ఫిర్యాదు చేసిన విద్యార్థులపై ప్రాక్టికల్స్‌లో మార్కులు తగ్గిస్తామంటూ కక్ష సాధింపులు కూడా చేస్తున్నారని తెలిసిందన్నారు. విద్యార్థిని మృతిపై న్యాయ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థిని తల్లిదండ్రులను కలిసి వారికి భరోసా కల్పించాలని కోరారు. విట్ యాజమాన్యం నిర్లక్ష్యానికి వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. సంవత్సరన్నర నుంచి యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థి మృతి చెందితే ఒక చిత్రపటం ఏర్పాటు చేసి నివాళులు కూడా అర్పించలేదని ఆరోపించారు. అనంతరం యూనివర్సిటీ గేటు ఎదురు ఉన్న స్తూపం వద్ద సాయి శ్రీయ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. సాయి శ్రీయ తల్లి మాట్లాడుతూ తమ బిడ్డ చనిపోయి వారం అవుతున్నా యూనివర్సిటీ వీసీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోగా సెక్యూరిటీ వారితో దాడి చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా అమ్మాయి ఎన్ని రోజులు యూనివర్సిటీకి వెళ్లిందో అటెండెన్స్ అయినా చూపించాలని... ఎలా చనిపోయింది... వివరాలు తెలుసుకోవడంతో పాటు తన రూమ్‌కి వెళ్ళాలన్నా అనుమతించడం లేదని తల్లడిల్లిపోయారు. ఏఐఎస్ఎఫ్ నాయకుడు గోడపైకి ఎక్కి ఉయ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేయడంతో పోలీసులు, సిబ్బంది అప్రమత్తమై తనని బలవంతంగా కిందకి దించేశారు. ఏమైనా ఉంటే లీగల్‌గా చూసుకోవాలని తల్లిదండ్రుల ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని చెప్పారు. వీసీ కోటిరెడ్డి స్పందించకపోతే విట్‌కు రావాల్సిన బస్సులను నిలిపివేసి బంద్ ప్రకటిస్తామని ఏఐఎస్ఎఫ్ నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ, అధ్యక్షులు పాశం వెంకటేష్, నాయకులు ఏశ్వంత్, కిరణ్, నాసరయ్య, అమర్నాథ్, సాయి, అజయ్, రాజేష్, అలెగ్జాండర్, హనోక్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు 'వత్స' చేయూత

విశాలాంధ్ర-విజయవాడ: విశ్వకర్మ ఆంధ్ర, తెలంగాణ సేవా సంస్థల సమాఖ్య (వత్స) ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు నగదు, దుస్తులు, నిత్యావసర వస్తువులు, హోమియో మందు పంపిణి చేశారు. చిట్టినగర్‌లోని పుల్లేటికుర్తి వారి కళ్యాణ మండపంలో పంపిణి కార్యక్రమాన్ని టీడీపీ అధికార ప్రతినిధి గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించారు. 250 మంది వరద బాధితులలోని విశ్వబ్రాహ్మణులకు రెండు తెలుగు రాష్ట్రాల్లో చురుకుగా సామాజిక సేవలు అందచేస్తున్న వెన్నో ట్రస్ట్, విశ్వంలో విలీనం సేవా ట్రస్ట్, విశ్వకర్మ ఫౌండేషన్ అండ్ సేవా ట్రస్ట్, శ్రీనివాస నిలయం చారిటీస్, ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం దాత జవ్వాది కూర్మాచార్యులు ఆధ్వర్యంలో దాతల సహాయంతో ఒక్కొక్క బాధితునికి 10కేజీల బియ్యం, దుప్పటి, చీర జాకెట్, 1000 రూపాయల నగదు, నిత్యావసర వస్తువుల కిట్, అంటువ్యాధులు ప్రబలకుండా హోమియో మందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెన్నో ట్రస్ట్ వ్యవస్థాపకులు బంగారు తాతారావు, విశ్వంలో విలీనం సేవా ట్రస్ట్ ఫౌండర్ పెంట శ్రీనివాసా చారి, శ్రీనివాసా నిలయం చారిటీస్ వ్యవస్థాపకులు కటకం శ్రీనివాసాచార్యులు, విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం ఆంధ్రప్రదేశ్ ప్రధాన సంచాలకులు అప్పలభక్తుల శివకేశవరావు (శివ శ్రీ), విశ్వకర్మ ఫౌండేషన్ అండ్ సేవా ట్రస్ట్ ప్రతినిధి వెదురుపర్తి మంగేష్, ఎన్టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ, అధ్యక్షుడు ధనాలకోట శోభన్ బాబు, బిసి సంక్షేమ సంఘం నగర అధ్యక్షులు చిప్పాడ చందు తదితరులు పాల్గొన్నారు.

మార్క్‌ఫెడ్ చైర్మన్ బంగార్రాజుకి అభినందనలు

విశాలాంధ్ర-విజయవాడ: ఇటీవల ఆంధ్రప్రదేశ్ మార్క్‌ఫెడ్ ఛైర్మన్‌గా నియమితులైన కర్రోతి బంగార్రాజుని విజయవాడ తూర్పు కాపు సంక్షేమ సంఘం నాయకులు గురువారం కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మహంతి వాసుదేవరావు, కార్యదర్శి నడిమింటి రమణ, గొర్లె కోటేశ్వరరావు, పిన్నింటి శ్రీనివాసరావు, పోత్తూరు కనకరావు, పిన్నింటి కనకారావు తదితరులు పాల్గొన్నారు.

4న దాండియా వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దసరా ఉత్సవాల సందర్భంగా ది విజయవాడ దాండియా కార్యక్రమాన్ని ఇంటర్నేషనల్ స్కూల్ బ్లూమింగ్ డేల్ మరియు జిజ్ఞాన సంస్థల ఆధ్వర్యంలో అక్టోబర్ 4న ఘనంగా నిర్వహించబోతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న అనేక సంఘాల ప్రతినిధులతో "కర్టెన్ రైజర్ మరియు సిడి లాంచ్" కార్యక్రమాన్ని పెనమలూరులోని బ్లూమింగ్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి బ్లూమింగ్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ హర్ సిమ్రాన్ కౌర్, ప్రముఖ మహిళా పారిశ్రామికవేత్త చందన బ్రదర్స్ అధినేత వాందిని చందన, జిజ్ఞాస సంస్థ సీఈవో గాయత్రి వరిగొండ, హన్స్ రాజ లి పటేల్, వేణు కుమార్ మరియు వివిధ రాష్ట్రాల 60 సమాఖ్యల ప్రతినిధులు పాల్గొన్నారు.

డిపిఆర్టీయు రాష్ట్ర జిల్లా కమిటీలకు పలువురి ఎన్నిక

విశాలాంధ్ర-వత్సవాయి : మండలంలోని భీమవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు డిపిఆర్టీయు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి శ్రీను ముఖ్య అతిథిగా జరిగిన సమావేశంలో యంపిపి పాఠశాల చినమోదుగపల్లిలో పనిచేస్తున్న యంద్రాతి మల్లేశ్వరరావును రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గ మరియు యంపిపియస్ భీమవరం నందు పనిచేయున్న జక్కారవీంద్రనాథ్ నుజిల్లా సహాధ్యక్షుడు ఏం పిపియస్ మక్కపేట నందు పనిచేయుచున్న షేక్.జాన్ ను జిల్లా ఉపాధ్యక్షుడు గ యంపిపియస్ కన్నెవీడు నందు పనిచేయుచున్న రెమిడాలనాగేశ్వరరావు ను, జిల్లా కౌన్సిలర్ గ ఏకగ్రీవంగా, ఎన్నుకున్నట్లు డిపిఆర్టీయు ఎన్టీఆర్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి మన్నప్రభాకర్ తెలియజేశారు ఈ సందర్భంగా వారికి నాయకులు ఆర్రాబాబు నాయక్ కాకానివెంకట శ్రీనివాసరావు అర్వాను ప్రసాద్ అజ్మీరశ్రీనివాసరావు మోంగియా నాయక్ బెల్లంకొండ పూర్ణయ్య సంగెపుకిరణ్ కుమార్ అజ్మీరవెంకటప్పయ్య బుజ్జి బాబు తదితరులు అభినందనలు తెలిపారు.

ముంపు బాధితులకు గృహోపకరణాలు



విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ ముంపు బాధితుల సహాయార్థం నందమూరి ఫ్యాన్స్ కామ్ సౌజన్యంతో గృహోప కరణాల సహాయ వితరణ చేస్తున్నామని అమరావతి బహుజన ఆత్మగౌరవ సమితి రాష్ట్ర అధ్యక్షులు పోతుల బాల కోటయ్య తెలిపారు.గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరద బాధితుల సహాయార్థం నందమూరి ఫ్యాన్స్ కామ్ రామకృష్ణ ఆధ్వర్యంలో భవిష్యత్తులో కూడా అమెరికా, జర్మనీ, లండన్ నుంచి కూడా మాట్లాడుతున్నారు. ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ గోళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ఇటువంటి ఆపద రాకూడదు ఆపదలో ఆదుకునే వాళ్ళు ఉండటం అదృష్టం. ఆపదలే లేకపోతే ఇంకా మహా అదృష్టం అని, మన తెలుగు జాతికి అటువంటి మహా అదృష్టం పట్టాలని కోరుకునే వాళ్ళు నేను కూడా ఒకడిని అన్నారు.ఈ కార్యక్రమంలో వరద ముంపుకు గురైన 23 కుటుంబాలకు ఫ్రెషర్ కుక్కర్లు, గ్రైండర్లు అందించారు.ఈ సమావేశంలోనందమూరి ఫ్యాన్స్అసోసియేషన్ ప్రతినిధిచలసాని శివ రామకృష్ణ, రామనాథం, .గూడపాటి పద్మ శేఖర్,మాదిగాని గురునాథం,సిరం శెట్టి నాగేంద్రరావు,కనకం శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

జనసేనానిపై సెటైర్లు వేస్తే క్షమించేది లేదు : బండి రామకృష్ణ

విశాలాంధ్ర-మచిలీపట్నంటౌన్ : చింత చచ్చినా పులుపు చావని రీతిలో పేర్ని నాని పిచ్చి ప్రేలాపనతో జనసేనానిపై సెటైర్లు వేస్తే జన సైనికులు క్షమించరని జనసేన మచిలీపట్నం ఇన్చార్జి బండి రామకృష్ణ అన్నారు. బుధవారం పేర్ని నాని జనసేనానిని విమర్శించడం పట్ల అభ్యంతర వ్యక్తం చేస్తూజన సైనికులు, వీర మహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు, పేర్ని నాని ఇంటిని చుట్టుముట్టి భారీ ఎత్తున నినాదాలతో ధర్నా నిర్వ హించి పేర్ని నాని దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ వైసిపి అధినేతజగన్, వైసిపి నాయకులు కూడా ముస్లిం, క్రిస్టియన్ ల వేషధారణలతో ఆయా మత పెద్దలను కలిసిన విషయం మరచి, పవన్ కళ్యాణ్ బాప్తిస్మం తీసుకున్నాడని, ముస్లిం పెద్దలతో కలిసి హలాల్ చేసిన పెద్ద ముక్కలు తిన్నాడని విమర్శించడం పద్ధతి కాదని, ఇంకొకసారి ఇటువంటివి రిపీట్ అయితే జనసైనికులు మచిలీపట్నంలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడ కనిపించినా పేర్ని నానిని చితక బాధటం ఖాయం అని అన్నారు. మచిలీపట్నం అగ్నిగుండంగా మారిందని అని సామాన్య ప్రజల జీవనానికి ఇబ్బంది కలుగుతుందని పోలీసులు జోక్యంచేసుకొని బందర్లో శాంతియుత వాతావ రణం నెలకొనేలా చేయాలని ప్రజలు కోరుచున్నారు.

స్వచ్ఛత హి కార్యక్రమానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : ప్రతి ఒక్కరూ స్వచ్ఛత హి కార్యక్రమానికి కృషి చేయాలని సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని పులిగడ్డ పంచాయితీలో సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీలో ఉన్న ముగ్గురు అంబాసిడర్లకు సబ్బులతో కూడిన కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ రమేష్, వైస్ ఎం.పి.పి పులిగడ్డ పిచ్చేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శి అనిత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితుల సహాయార్థం చెక్ పంపిణీ

విశాలాంధ్ర-అవనిగడ్డ : బొండాడ గ్రూప్ చైర్మన్ బొండాడ రాఘవేంద్రరావు వరద బాధితుల సహాయార్థం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు గురువారం సిఎం క్యాంప్ కార్యాలయంలో 25 లక్షల రూపాయల విలువ గల చెక్కును అందచేశారు. దివిసీమలోని నాగాయలంక మండలం పరచివర గ్రామానికి చెందిన బొండాడ రాఘవేంద్రరావు ఆ గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

301 బస్సు సర్వీస్‌ను అమరావతి వరకు నడపండి

విశాలాంధ్ర-విజయవాడ: విజయవాడ నుంచి అమరావతి వరకు 301 బస్సు సర్వీస్ అమరావతి వరకు నడపాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ఏపీఎస్ ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు విజయవాడలోని పండిట్‌నెహ్రూ బస్టేషన్‌లో ఆర్టీసీ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ జాన్ సుధాకర్‌ని గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాస్తి మాట్లాడుతూ ఇటీవల భారీ వర్షాలు, వరదలతో పెదమద్దూరు వంతెన రహదారులు పూర్తిగా దెబ్బతిన్న కారణంగా ఆర్టీసీ బస్సులు ప్రస్తుతం పెద మద్దూరు వంతెన వరకు నడుస్తున్నాయని చెప్పారు.

మహారాజశ్రీ విజయవాడ ఏడవ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.2/2024

పిటీషన్ :
తిరువీధుల సుజాత ... వాది
మరియు
చౌటపల్లి జార్జిముల్లర్ ... ప్రతివాది

టు :
చౌటపల్లి జార్జిముల్లర్, తండ్రి ఆదాం,
నివాసము : క్రీస్తు దీవెన ప్రార్థనా మందిరం గుడివాడ రోడ్డు, మానికొండ గ్రామము, ఉంగుటూరు మండలం, కృష్ణాజిల్లా - 521260.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు నోటీసు నిమిత్తం ది. 14-10-2024వ తేదీకి వాయిదా అయివున్నది. సదరు తేదీన మీరు పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10.30కు స్వయముగా గాని, వకీలుద్వారా గాని హాజరై ఆక్షేపణలను తెలుపగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

// కోర్టువారి ఉత్తర్వులననుసరించి//
వాయిదా తేది : 14.10.2024

కె. పకుళాదేవి, న్యాయవాది
వణుకూరు, పెనమలూరు మండలం
కృష్ణాజిల్లా, సెల్ నెం. 9392922017
విజయవాడ, ది.26-09-2024

వరద బాధితులకు చేయూత

విశాలాంధ్ర-విజయవాడ: బుడమేరు వరదలతో నష్టపోయిన విద్యుత్ మీటర్ రీడర్లకు ఏఐటీయూసీ అనుబంధమీటర్ రీడర్‌ల యూనియన్, ఆంధ్రప్రదేశ్ రిటైరీస్ బ్యాంకు ఫెడరేషన్ చేయూతనందించారు. మీటర్ రీడర్లకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్ల యూనియన్ తరుపున ఒక్కొక్కరికి రూ.4 వేల నగదు అలాగే ఏఐటీయూసీ అనుబంధ సంస్థ రిటైర్డ్ బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ వారు 2 దుప్పట్లు, 2 లుంగీలు, 2 టవల్స్ కలిపి ఉన్న కిట్లు ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఓబులేసు, వెంకట సుబ్బయ్య, రిటైర్డ్ బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ చైర్మన్ కొండలరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. గొల్లపూడిలోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు మాట్లాడుతూ వరదల్లో నష్టపోయిన మీటర్ రీడర్లకు విద్యుత్ యాజమాన్యం ఆదుకోవాలని, మీటర్ రీడర్లకు రావాల్సిన ఆగస్టు నెల వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలని, వరదల కారణంగా సెప్టెంబర్ లో ఇంటింటికి తిరిగి రీడింగ్ తీసే అవకాశం లేనందువలన ఆగస్టు నెల వేతనాన్ని పరిగణలో తీసుకొని సెప్టెంబర్ నెలకు అదే వేతనాన్ని వర్తింపచేయాలని విద్యుత్ యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, మీటర్ రీడర్ల గౌరవ అధ్యక్షుడు బాలకాశీ, మీటర్ రీడర్ల అధ్యక్షులు రామకృష్ణ ,రమేష్, శివారెడ్డి, శివ రామకృష్ణ, పవన్, ఓంకార్, మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

లారీని ఢీకొన్న కారు-ఇద్దరి మృతి

విశాలాంధ్ర-గన్నవరం : చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై గన్నవరం పట్టణ శివారులో గురువారం తెల్లవారుజామున విశాఖపట్నం నుంచి వస్తున్న కారు ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొనగా ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరో ముగ్గురి తీవ్రగాయాలయ్యాయి. మృతులు బాపట్ల జిల్లా కోటపాడుకు చెందిన మార్క్(25), మేరీ(38) క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసునమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

వాహనాల చోరీలకు పాల్పడే దొంగల అరెస్టు...

విశాలాంధ్ర-నందిగామ : చోరీలకు పాల్పడితే కటకటాలు తప్పు అని ఏసీపీ రవి కిరణ్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చోరీలకు పాల్పడితే కటకటాలు తప్పవని అన్నారు. చోరీలకు పాల్పడే ముగ్గురు వ్యక్తులను గురువారం అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి 12 టైర్ల లారీ ఒక బైక్, నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ కేసులను చేదించిన సీఐ లచ్చునాయుడు, ఎస్సైలను, పోలీస్‌సిబ్బందిని అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకులు దుర్మరణం

విశాలాంధ్ర-ఎ.కొండూరు : తిరువూరు-విజయవాడ జాతీయ రహదారిపై ఎ.కొండూరు అడ్డరోడ్డు సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకులు మృతిచెందారు. పోలీసులు వివరాల ప్రకారం ఎ.కొండూరు అడ్డ రోడ్డుకు చెందిన మామిళ్ళ శ్రీనివాసరావు(42) కుమారుడు మామిళ్ళ ప్రసంగి కుమార్(19)తో కలిసి ఆగిఉన్న బైక్‌ను తిరువూరు నుండి మైలవరం వెళ్తున్న గ్యాస్ బండల లారీ ఢీకొట్టింది. దీంతో శ్రీనివాసరావు, కుమారుడు ప్రసంగికుమార్లకు తలకు బలమైన గాయాలై తీవ్ర రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మామిళ్ళ కుటుంబరావు ఫిర్యాదుతో కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, డ్రైవర్‌ను అదుపులో తీసుకున్నట్లు ఎస్ఐ చల్లా కృష్ణా తెలిపారు.

ప్రయాణికులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రయాణికులకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించటమే ప్రధాన లక్ష్యంగా విజయవాడ రైల్వే డివిజన్‌లో లు రైల్వేస్టేషన్లు,15 ప్యాంట్రీ కార్లను తనిఖీ చేసినట్లు డిఆర్ఎం నరేంద్ర ఎ. పాటిల్ తెలిపారు. స్వచ్ఛతా హి సేవా ప్రచారంలో భాగంగా గురువారం రైల్వే స్టేషన్లు, ఆన్‌బోర్డ్ రైళ్లు,పరిసర ప్రాంతాలలో పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహార సేవలను అందించటమే లక్ష్యంగా సమగ్ర స్వచ్ఛ ఆహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధికారులు పరిశుభ్రత,భద్రతను తప్పకుండా పాటించాలని ఆదేశించారు.అనంతరం "క్లీన్ ట్రైన్, క్లీన్ ఫుడ్" పేరుతో ర్యాలీలు నిర్వహించారు.

మండలంలో స్వచ్ఛతాహి సేవ కళా జాతర

విశాలాంధ్ర-పెదపారుపూడి : స్వచ్ఛత హి సేవ పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెంట్రప్రగడ, దోసపాడు, యలమర్రు గ్రామాలలో బిల్లపాడు కళాకారులచే కళాజాతర కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు జరిగిందని కళాకారుల బృందం ఎడవల్లి వీరయ్య, రవితేజ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రత, మొక్కల నాటడం, ఎలక్ట్రానిక్ వేస్ట్, ప్లాస్టిక్ వాడకం నిషేధం తదితర అంశాలపై కళారూపంలో ప్రజలకు వివరించినట్లు ఆయన తెలిపారు.

కొనకళ్లను కలిసిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఆర్టీసీ చైర్మన్‌గా ఎన్నికైన మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావును గురువారం ఆయన నివాసంలో సీపీఐ నాయకులు కలిసి అభినందించారు. ఆర్టీసీని అన్ని విధాలుగా అభివృద్ధి చెందే విధంగా తీసుకువెళ్లాలని, కార్మిక సమస్యలను సామరస్యంగా పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర కంట్రోలర్ కమిషన్ సభ్యులు మోదుమూడి రామారావు కోరారు. సిపిఐ సహాయ కార్యదర్శి ఒడుగు చైతన్య కుమార్, మోదుమూడి నాగరాజు, ఏఐటీయూసీ నాయకులు యర్రం శెట్టి ఈశ్వరరావు, విశాలాంధ్ర స్టాఫ్ రిపోర్టర్ చిట్టిబోయిన శ్రీనివాసరావు కలిసి అభినందించిన వారిలో ఉన్నారు.

అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే కొలికపూడి

విశాలాంధ్ర-ఎ.కొండూరు : రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఎ.కొండూరు మండలం గొల్లమండలంలో సర్పంచ్ దాడి సరిత అధ్యక్షతన ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను పంపిణీ చేస్తూ తలుపులకు స్టిక్కర్లను అంటించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 5 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి చీకటి అరాచక పాలనకు ప్రజలు స్వస్తి పలికి చంద్రబాబు నాయకత్వంలో ఈ రాష్ట్రానికి మంచి ప్రభుత్వాన్ని అందించారన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, తిరువూరు ఏఎంసీ మాజీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ వాసం మునియ్య,దాడి రామారావు, దాడి నాగమల్లేశ్వరరావు, పిన్నమనేని శ్రీనివాసరావు, చిట్టిబాబు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యావసరాలు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో ఇటీవల వరదలతో అధికారుల అలసత్వంతో వరద నష్ట నమోదులో ఆలస్యం జరగడంతో ప్రభుత్వం నుండి నిత్యావసర సరుకులు అందలేదు. ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య సహకారంతో దాతల వితరణతో కాలనీవాసులకు బియ్యం, నూనె, దుప్పట్లు ఎమ్మెల్యే సోదరుడు శ్రీరామ్ ధనుంజయ చినబాబు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో 9వార్డ్ కౌన్సిలర్ పేరం సైదేశ్వరరావు, మైనేని రాధా, వార్డ్ నాయకులు గద్దం రాంబాబు యాదవ్, యమర్తి బోస్ యాదవ్, ఇంటూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారాలతోనేసంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-కూచిపూడి : గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన పిల్లలుజన్మిస్తారని పేర్కొంటూ పెరటి దొడ్డిలో పోషకాలు కలిగిన ఆకుకూరలనుసాగు చేసుకుని తీసుకోవాలని అలాగే చిరుధాన్యాలను సైతం తీసుకోవాలనిమొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని నిడుమోలు సెక్టార్ సూపర్వైజర్ అబ్దుల్ సలీమున్నీసా సూచించారు. మొవ్వ మండలంలోని నిడుమోలు-5 వమ్మలేశ్వరం) అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషకాహార మసోత్సవేడుకలను నిర్వహించారు.

సీఎం సహాయ నిధికి కేఎంవీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ రూ. కోటి విరాళం



విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వరద బాధితులకు సహాయార్థం కేఎంవీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సీఎం సహాయనిధికి రూ. కోటి విరాళాన్ని సంస్థ అందజేసింది. కేఎంవీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ఎండీ కె.ఎం.వి. ప్రసాద్ రావు, డైరెక్టర్ పృథ్వీరామ్ గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి విరాళానికి సంబంధించిన చెక్కును అందజేశారు. వరద బాధితుల సహాయార్థం భారీ మొత్తాన్ని విరాళంగా అందజేసిన కేఎంవీ సంస్థ ప్రతినిధులను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అభినందించారు. ఊహించని విపత్తు కారణంగా సర్వం కోల్పోయిన ప్రజల కష్టాలు తమ హృదయాన్ని కలచివేశాయని, వారిని ఆదుకోవడం తమ కర్తవ్యంగా భావించి సహాయ చర్యలను చేపట్టామని కేఎంవీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ఎండీ కె.ఎం.వి. ప్రసాద్ రావు తెలియజేశారు. ఆ క్రమంలోనే, ముఖ్యమంత్రి సహాయ నిధికి ఒక కోటి రూపాయల విరాళాన్ని అందజేశామని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, రాష్ట్రం ఈ విపత్తు నుంచి త్వరగా కోలుకుని అభివృద్ధి పథంలో పయని స్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

మహారాజశ్రీ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు: విజయవాడ

E.A.No.214/2022 IN E.P.No.55/2016 IN O.S.No.352/1998

Between:
Saani Maheswara Rao and another - Petitioners/3rd parties
And
G.Venkata Lakshmi Durga Prasad and others - Respondents
To

3వ రెస్పాండెంట్: సాని వెంకట నారాయణ, తండ్రి: వెంకయ్య, హిందువు, 62 సం. నివాసము: గీతా మందిర్ రోడ్, కొండపల్లి, ఇబ్రహీంపట్నం మండలం, యన్.టి.ఆర్/ కృష్ణాజిల్లా.

4వ రెస్పాండెంట్: దలమున్పోయిన రమణ, తండ్రి: కుప్పుస్వామి, హిందువు, 62 సం. నివాసము: గీతా మందిర్ రోడ్, కొండపల్లి, ఇబ్రహీంపట్నం మండలం, యన్.టి.ఆర్/ కృష్ణాజిల్లా.

5వ రెస్పాండెంట్: కూరి మునిరెడ్డి, తండ్రి:ఎల్లయ్య, హిందువు, 62 సం. నివాసము: గీతా మందిర్ రోడ్, కొండపల్లి, ఇబ్రహీంపట్నం మండలం, యన్.టి.ఆర్/ కృష్ణాజిల్లా.

6వ రెస్పాండెంట్: కాశి వెంకటేశ్వరరావు, తండ్రి:వెంకటేశ్వరరావు, హిందువు, 58 సం. నివాసము: గీతా మందిర్ రోడ్, కొండపల్లి, ఇబ్రహీంపట్నం మండలం, యన్.టి.ఆర్/ కృష్ణా జిల్లా.

7వ రెస్పాండెంట్: నెరుసు విజ్ఞం, తండ్రి:శేషయ్య, హిందువు, 58 సం. నివాసము: గీతా మందిర్ రోడ్, కొండపల్లి, ఇబ్రహీంపట్నం మండలం, యన్.టి.ఆర్/ కృష్ణాజిల్లా.

8వ రెస్పాండెంట్: ఏర్పుల నైసయ్య, తండ్రి:ఎల్లయ్య, హిందువు, 58 సం. నివాసము: గీతా మందిర్ రోడ్, కొండపల్లి, ఇబ్రహీంపట్నం మండలం, యన్.టి.ఆర్/కృష్ణాజిల్లా.

పై తెలిపిన 3 నుండి 8 వ రెస్పాండెంట్లు ఎన్ని పర్యాయములు శ్రీ కోర్టు వారి ద్వారా, రిజిస్టర్ పోస్ట్ ద్వారా నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టువారు పేపర్ పబ్లికేషన్ ద్వారా 3 నుండి 8 వ రెస్పాండెంట్లుకు నోటీసులు ఆర్డర్ చేసినారు. కావున 3 నుండి 8 వ రెస్పాండెంట్లు ది.15-10-2024న ఉదయం 10.30గం॥లకు స్వయముగా కాని, తమ లాయర్ గారి ద్వారాగాని శ్రీ కోర్ట్ వారి ఎదుట హాజరై ఎట్టి అక్షేపణలు ఉన్న తెలుపగలరు. లేని ఎడల శ్రీ కోర్ట్ వారు వీరి పరోక్షమున కేసు తీర్మానించబడును అని ఇందు మూలముగా తెలియ చేయడమైనది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

వాయిదా: 15-10-2024

పి. శివశంకర రావు, అడ్వకేట్
గాంధీనగర్, విజయవాడ-3.

CHANGE OF NAME

I, SARIALLI KRISHNA MOHANA REDDY (Old Name) S/o. Saripalli Sreemannarayana Reddy R/o. H.No. 3-27A, Janardhanapuram Village, Nandivada (M), Krishna Dist. - 521 321, A.P. I have changed my name as **SARIPALLI KRISHNA MOHAN REDDY** (New Name). Here after my name is known as **SARIPALLI KRISHNA MOHAN REDDY.**

IN THE COURT OF THE HON'BLE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VIJAYAWADA

EP No. 418 of 2022 In ACP No. 57 of 2021

Between:
Dhana lakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd Branch at Vijayawada, Rep. by It's Foreman/Manager Kancharla Ravi Prasad S/o Koteswara Rao, aged about 54 years, Resident of Vijayawada ... Dhr
AND
Veampaty Padmavathi and others ... Jdrs

To,
1. Pithani Ramakrishna, S/o P.Sathyanarayana, working as Jr. Plant Attendant, O/o ADE/General/CHP-III & IV/0/DR, NTTPS, Ibrahimpatnam, Krishna Dist. Residing at Qrt.No. G-70-73, B-Colony, Nukalamma Arche Lane, Ibrahimpatnam, Kondapally, Krsihna District-521456. **(Jdr No. 2)**
2. Vemulapalli Sudheer, S/o V.Nagabhushanam, working as Plant Attendant, O/O DE/CAM/Stage 3/DR NTTPS, Ibrahimpatnam, Krishna Dist. Residing at Qrt.No. UD/LD-104, A-Colony, Dr.NTTPS Qarters, Ibrahimpatnam, Kondapally, Krishna Dist-521456. **(Jdr No. 3)**
Jdrs 2 and 3

Please take notice that the above EP had filed for recovery of Award amount and the Hon'ble Court ordered notice to both of you and posted the matter to **21-10-2024** for your appearance. So you are here by requested to appear before Hon'ble Prl. Civil Judge (Junior Division) at Vijayawada to answer the **claim on 21-10-2024 at 10-30 A.M.** in person or through your advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Hon'ble Prl. Civil Judge (Junior Division) Court, Vijayawada)
Date of Adjournment: 21-10-2024

A PRASOON KUMAR, Advocate, # 25-104, F2, Sri Chakra Apartments, Yanamalakuduru, Vijayawada-7

చారిత్రాత్మక ప్రదేశాల్లో స్వచ్ఛత హి సేవ : కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పేరు ప్రఖ్యాతులు పెరగాలంటే చారిత్రాత్మిక ప్రదేశాలో స్వచ్ఛత ఎంతో ముఖ్యమైనదని స్వచ్ఛత హి సేవ నిజమైన అర్థం అని నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర అన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా చారిత్రాత్మక ప్రదేశమైన గాంధీ కొండపై గురువారం నిర్వహించిన శ్రమదానంలో కమిషనర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరిగే స్వచ్ఛత కార్యక్రమంలో గాంధీకొండ, మొగల్రాజ్ పురంలోని కొండ గృహాల్లో వ్యర్థాలను తొలిగించి పరిశుభ్రపర్చినట్లు తెలిపారు. విద్యార్థులు, సర్కిల్-1 కార్యాలయం సిబ్బంది, కమిషనర్ ధ్యానచంద్ర గాంధీ కొండలో ఉన్న ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు, గడ్డి, కలుప మొక్కల్ని స్వయంగా తొలిగించారు. ఈ కార్యక్ర

మంలో నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ కేవీ.సత్యవతి, సీఎంవోహెచ్ డాక్టర్ పీ.రత్నావళి, జోనల్ కమిషనర్లు రమ్యకీర్తన, ప్రభుదాస్, ఎంఎంహెచ్‌వోలు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ బాబుశ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీనివాస్, సర్కిల్-1 సిబ్బంది, గాంధీజీ మున్సిపల్ హైస్కూల్, పాదుర్తి సుందరమ్మ హైస్కూల్, వించిపేటలోని మహమ్మద్ అలీపురం ఉర్దూ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ లక్ష్యంగా శిక్షణ

అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని మెడల్స్ తెచ్చే విధంగా విద్యార్థులకు శిక్షణ కల్పించాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర సంబందిత అధికారులను ఆదేశించారు. స్థానిక నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ చాంబర్‌లో కమిషనర్ గురువారం వీఎంసీ స్పోర్ట్స్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్పోర్ట్స్ డైరెక్టర్ శ్రీనివాస్, సూపరిండెండింగ్ ఇంజనీర్లు రామమోహన్, శ్రీరామచంద్ర మూర్తి, నగరపాలక సంస్థ పరిధిలోని జిమ్ కోచ్‌లు, స్విమ్మింగ్ కోచ్‌లు, స్టేడియం ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

నాగుబండి రామారావు సంస్మరణ సభ

విశాలాంధ్ర-తిరువూరు: నియోజకవర్గ ప్రముఖ వ్యాపారవేత్త నాగుబండి రామారావు సంస్మరణ గురువారం జరిగింది. ఈ సభలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా మాట్లాడుతూ నాగుబండి రామారావు ప్రముఖ వ్యాపారవేత్తల్లో ఒకరని, అతను సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని నీరు పేదలకు వస్త్ర పంపిణీ చేసేవారు. ప్రకృతి వైపరీత్యాలు కూడా తన వంతు సహాయం చేసేవారు. ఇండో సోవియట్ మైత్రి సంఘం తరపున తిరువూరు నుండి రష్యా వెళ్లి సందర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, ఎన్టీఆర్ జిల్లా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కే సుభాని పాల్గొని నివాళులర్పించారు.

మంచి ప్రభుత్వానికి అండగా నిలవాలి : రమణ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని రాణిగారితోట 17 డివిజన్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి వారిని కోరుతున్నారు. "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా కృష్ణలంక రాణిగారితోటలో టీడీపీ నాయకులు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ పార్టీ ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి పుట్ల రమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాణిగారితోటలోని మసీదు వీధి, కరకట్ట ఫీడర్ రోడ్డు తారకరామ నగర్ పలు వీధుల్లో ఇంటింటికి వెళ్లి చంద్రబాబు 100 రోజుల పరిపాలన గూర్చి వివరిస్తున్నామన్నారు. స్థానిక శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ ఆదేశం మేరకు ఈ కార్యక్రమం తలపెట్టినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో 81వ సచివాలయం అడ్మిన్ బాలకృష్ణ, నాగమణి(సచివాలయ మహిళా కానిస్టేబుల్), డివిజన్ నాయకులు ముని పోలిపల్లి, వేల్పుల శౌరి, 17వ డివిజన్ ప్రధాన కార్యదర్శి మొకర ఆది బాబు, మహిళా అధ్యక్షురాలు మల్లెల కుమారి, కుంభ ఏసుపాదం, అరవపల్లి విశ్వనాథం, కొమ్ము వెంకటేశ్వరరావు, వేల్పుల గురవయ్య, గోపాల్ దాస్ రమణయ్య, ఎస్‌కే.అమీనా, వెంకటమ్మ, గోవిందమ్మ, వెంకయ్య, సలాదుల అప్పారావు, డేవిడ్ రాజ్, టీడీపీ డివిజన్ నాయకులు ఎస్‌కే.మదర్, మోర విజయ, వేల్పుల సురేష్ పాల్గొన్నారు.

ప్రయాశ్చిత్త దీక్ష

విశాలాంధ్ర-కృత్తివెన్ను : తిరుపతిలో కల్తీ లడ్డు పంపిణీకి నిరసనగా లక్ష్మీపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కూటమి నాయకులు, అభిమానులు ప్రాయశ్చిత్త దీక్ష చేశారు. గురువారం నిర్వహించిన ప్రాయశ్చిత్త దీక్ష లో దేవాలయ ప్రాంగణాన్ని శుభ్రపరచారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, చామన గంగాజలం, పులగం సత్యనారాయణ, కొప్పర్తి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

డ్రైయిన్‌ల పూడిక తీత

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఇటీవల మురుగు కదలక ఎక్కడికక్కడే తిష్ట వేయడంతో డ్రైనేజిలలో పూడికతీత పనులు చేపట్టారు. పూడిక తీత పనులలో భాగంగా గురువారం 6వ వార్డులోని డ్రైనేజిలలో పూడికతీత పనులు పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు ఆద్వర్యంలో చేపట్టారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్లు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వకార్యాలయాల్లో ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయటానికి గురువారం నుంచి ప్రారంభించారు. విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరు కే రమేష్‌బాబు పర్యవేక్షణలో కూచిపూడిలో 8 కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్లు బిగించారు. ప్రభుత్వ సంస్థలలో 416 స్మార్ట్.మీటర్లు మంజూరైనాయి. పాత సర్వీస్ నెంబర్‌తోనే ఈ మీటర్లను ఏర్పాటు చేస్తున్నారు. కూచిపూడి లో కార్యక్రమంలో ఎల్.ఐ. డి. శ్రీహరి, ఎల్ ఎన్.శంకరరావు, ఏ.ఎల్.ఎం .వి రవికుమార్, తదితరులు ఏ.ఈ.కే. రమేష్ బార్ తో పాటు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-గన్నవరం : విజయవాడ వరద బాధితుల సహాయార్థం సీఎం సహాయనిధికి గన్నవరం స్రవంతి హైస్కూల్ ప్రిన్సిపాల్ కొమ్మినేని రామకృష్ణ, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు రూ. 2 లక్షల చెక్కును అందజేశారు. ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులు ఈలాంటి సహాయ సహకారాలు అందించాలని వారందరూ, అందరు బాగా చదువుకుని మన దేశ అభివృద్ధిలో పాత్ర పోషించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయండి : ఈఈ

విశాలాంధ్ర-పెదపారుపూడి : గృహ నిర్మాణాలు నిర్ణీత కాలంలోపు పూర్తిచేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ గుడివాడ ఈఈ ఎం రామోజీనాయక్ గురువారం అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మన ఇల్లు మన గౌరవం అనే కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో ఏవో, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1.0లో మంజూరైన హౌసింగ్ ఇళ్లను లబ్ధిదారులు 2025 మార్చి 31వ తేదీ లోపు నిర్మాణం పూర్తి చేసుకోవాలని మండలంలోని ప్రతి ఒక్క లబ్ధిదారులకి తెలియజేయాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందని ఆయన ఆ సమావేశంలో తెలిపారు. ఆ విధంగా మార్చి 31వ తేదీ లోపు పూర్తి చేయని ఇళ్లను రద్దు చేయటమే కాకుండా మరొకసారి ఇంటిని నిర్మించుకోవడానికి అనుమతి ఇచ్చే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏవో వెంకటరమణారావు, హౌసింగ్ ఇన్చార్జి ఏఈ ఫణింద్ర, పంచాయతీ కార్యదర్శులు సాగర్ రాణి శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ నాగేంద్రబాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ సమస్యతో బాధితుడికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-చల్లపల్లి : రెండు కిడ్నీలు పాడై పోయి కిడ్నీ సమస్యలతో చికిత్స పొందుతున్న చల్లపల్లి గ్రామానికి చెందిన అబ్దుల్ సుభాన్ కు చల్లపల్లి దస్తావేజు లేఖరులు, వీఆర్వోలు సాయమందించారు. జనసేన మహిళా నేత తోట కనక దుర్గ ద్వారా విషయం తెలుసుకున్న డాక్యుమెంటరీ రైటర్లు, వీఆర్వోలు కలిసి తమవంతుగా రూ.16వేల 700లను గురువారం సుభాన్ కు అందచేశారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంటరీ రైటర్లు కస్తూరి వరప్రసాద్, వడ్లమూడి రాజశేఖర్, దావులూరి మధుసూధనరావు, తోట నాగేశ్వరరావు, తోట రాజశేఖర్, ఆకుల లక్ష్మీనారాయణ, బత్తుల సాయి, సుబ్రహ్మణ్యం, తాళ్లూరి హరి, గుడిపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కొమ్మినేని నర్సయ్య సేవాతత్పరులు : ఎమ్మెల్యే సౌమ్య

విశాలాంధ్ర-కంచికచర్ల : సుదీర్ఘ తెదేపా రాజకీయవేత్త సేవా తత్పరులు గని ఆత్కూరు మాజీ సర్పంచ్ కొమ్మినేని నరసయ్య అని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కొనియాడారు. గనిఆత్కూరులోని కొమ్మినేని కాంస్య విగ్రహాన్ని గని ఆత్కూరు ప్రధాన కూడలినందు ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మాజీ మంత్రి విజయవాడ పార్లమెంటు అధ్యక్షులు నెట్టెం రఘురాంతో కలిసి గురువారం ఆవిష్కరించారు. మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు,గని ఆత్కూరు సర్పంచ్ షేక్ ఇబ్రహీం, జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు మోరకొండ ఏడు కొండలు, పొన్నం రవి, ఇప్పర్ల ఆంజనేయులు, చెవిటికలు సొసైటీ అధ్యక్షులు కోగంటి విష్ణు, పాల్గొన్నారు.

కొనకళ్లకు టీడీపీ నేతల సత్కారం

విశాలాంధ్ర -కూచిపూడి : ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్‌గా నియమితులైన నారాయణరావును టీడీపీ అధ్యక్షులు, బందరు మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ రావును మచిలీపట్నంలోని ఆయన నివాసంలో మొవ్వ గ్రామ తెలుగుదేశం నాయకులు కలిసిఅభినందించిసన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు ఈడే నాగేశ్వరరావు, కార్యదర్శి పొట్లూరి బ్రహ్మేశ్వర రావు, నాయకులు తాతినేని పూర్ణచంద్రరావు, మండవ (బుజ్జి) కోటేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు, శీలం బాబురావు తదితరులు ఆయన అభినందించిన వారిలో ఉన్నారు.

రోడ్ల మరమ్మతులు ఎమ్మెల్యే సౌమ్య తనిఖీ

విశాలాంధ్ర- నందిగామ: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎన్టీఆర్ జిల్లాలో రహదారులు, వంతెనలు, కల్వర్టులు పూర్తిగా దెబ్బతిన్నాయి. నందిగామ నియోజకవర్గం ఐతవరం వద్ద జాతీయ రహదారి పై మున్నేరు వాగు పొంగడంతో రెండు రోజులు జాతీయ రహదారి దిగ్బంధం జరిగిన విషయం తెలిసిందే. కాగా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బుధవారం నందిగామ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య ఐతవరం జాతీయ రహదారి వద్ద జరుగుతున్న మార్జిన్ పనులను పరిశీలించారు.

అంచనాలకు అనుగుణంగా పాలన : రావి

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: ఇది ప్రజలు కోరుకున్న మంచి ప్రభుత్వమని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి వారి సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తామని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం గుడ్లవల్లేరు మండలం కౌతవరం గ్రామంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు వెనిగండ్ల రామకృష్ణ (నాని), చేకూరు జగన్మోహన్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు వివరించిన మాజీ ఎమ్మెల్యే రావి, వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ కూటమి పార్టీకి 175 స్థానాలకు గానూ 164 ఎంఎల్ఏ సీట్లు ఇచ్చి గొప్ప విజయాన్ని అందించారని, అందుకు ప్రజల అంచనాలకు అనుగుణంగా సుపరిపాలన అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ ఎఓ ఇమ్రాన్, గుడ్లవల్లేరు డిప్యూటీ తహసీల్దార్ లోవరాజు, మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, జనసేన పార్టీ అధ్యక్షుడు తోట చిన్నారి, సీనియర్ టిడిపి నాయకులు వల్లభనేని వెంకట్రావు, టిడిపి నాయకులు, మండల ఎన్డీఏ కూటమి పార్టీల నేతలు, అధికారులు పాల్గొన్నారు.

వీర వనిత ఐలమ్మ జయంతి

విశాలాంధ్ర, తెనాలి : రజకచెరువు వద్ద గురువారం తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ఫణిదపు దుర్గ ఆధ్వర్యంలో తెలంగాణ వీరవనిత చిట్యాల చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమం జరిగింది. ఫణిదపు దుర్గ మాట్లాడుతూ ఐలమ్మ పోరాట ప్రతిభను వివరించారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని నేటి తరం ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో తాడిబోయిన హరిప్రసాద్, జొన్నాదుల మహేష్, పసుపులేటి త్రిమూర్తి, బ్రహ్మేశ్వరరావు, చాట్రగడ్డ ఆంజనేయులు, కావేటి వేణు, కొడాలి సుబ్రహ్మణ్యం, మునిపల్లి రామకృష్ణ, శివ శంకర్, పూర్ణ, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

వార్డుల్లో స్వచ్ఛత హీ సేవ

విశాలాంధ్ర, తెనాలి : మున్సిపల్ ఛైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, మున్సిపల్ కమిషనర్ బి.శేషన్నల ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం గురువారం తెనాలి 19,18,29వ వార్డులలో నిర్వహిం చారు. మున్సి పల్ ఛైర్‌పర్సన్ రాధిక మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన స్వచ్ఛత హి సేవ-2024 కార్యక్రమం విజయవంతం చేసిన వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శానిటేషన్ పనులు పరిశీలించి వారికి తగిన సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమం లో వైస్‌ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, హెల్త్ ఆఫీసర్ డా.హెలెన్ నిర్మల, వార్డు కౌన్సిలర్లు, శానిటరి ఇన్‌స్పెక్టర్స్, అసిస్టెం ట్ కమిషనర్ లక్ష్మీపతి డిఈ శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దూర విద్యా విధానానికి నెలాఖరు వరకు గడువు

విశాలాంధ్ర-నూజెండ్ల : చదువుకు దూరమైన వారికి.. చదువుతూ మధ్యలోబడి మానివేసిన వారికి..పదోవ తరగతి తప్పిన వారికి..14 సంవత్సరాలు నిండి చదవటం రాయగలిగిన వారికి ఎటువంటి విద్యార్హతలు లేనప్పటికీ ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం దూరవిద్యా విధానం ద్వారా పదో తరగతి చేరటానికి ఈ నెల ఆఖరి వరకు సమయం ఉంది. 2024-25 విద్యా సంవత్సరానికి పదోవ తరగతి, ఇంటర్మీడియట్‌లో చేరుటకు పూర్తి వివరాల కోసం స్థానిక నూజెండ్లలోని జీపీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని మండల విద్యాశాఖ అధికారి నలబోలు రవిచంద్ర తెలియజేశారు.

సామాజిక విప్లవ జ్యోతి జాషువా

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: దేశంలో కుల మతాల అసమానతలపైన తన కవిత్వం ద్వారా పోరాటం చేసిన పోరాట యోధుడు పద్మభూషణం గుర్రం జాషువా అని దళిత్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కృపాచారి అన్నారు. కార్ట్స్ సంస్థ ఏర్పాటు చేసిన మహా కవి జాషువా 129 జయంతి ఉత్సవం సంతోష్ నగర్ ఆర్నాల్ట్ పాల్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసినసభకు ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఈ జయంతి సభకు దళిత రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎం.స్వర్ణలతాదేవి అధ్యక్షత వహించి మాట్లాడుతూ భారతదేశంలో దళిత ఉద్యమాలకు జాషువా రచనలు దిక్సూచిగా నిలిచాయని, ఈ దేశంలో తమ వాటా ఎంతో రాజ్యాంగబద్ధంగా పోరాటం చేయాలని జాషువా రచనలు చెబుతున్నాయని సమాజం ఉన్నంత వరకు జాషువా తన కవిత్వం ద్వారా జీవించి ఉంటారని ఆమె అన్నారు. నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగు అధ్యాపకులు డాక్టర్ పిల్లి వాసు మాట్లాడుతూ అసమానతలు ఉన్నంతకాలం నేటి సమాజానికి జాషువా కవిత్వం అవసరమని, యువత ఆయన రచనలను అధ్యయనం చేసి కృషి చేయాలని కోరారు. రేడియో రంజన్ డైరెక్టర్ సత్యవాణి మాట్లాడుతూ ఛీత్కారాలు పొందిన నచోటనే సత్కారాలు పొందిన కవిదిగ్గజం అని అన్నారు. కార్ట్స్ సంస్థ చైర్మన్ డాక్టర్ పి.ఫ్రాంక్ విశ్వనాథ్ మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజా గాయకులు రమణ, లెనినా ఆలపించిన జాషువా గీతాలు సభను ఆకట్టుకున్నాయి. కార్ట్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ టి అమర్నాథ్, దళిత రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారి కార్యక్రమాన్ని పరిరక్షించారు. సభానంతరం సాహితీ రంగంలో సేవలు చేసిన డా.జి.రామారావు, డా.పిల్లి వాసు, కె.జె.రమేష్, కె.ఆనిరాజు, కవి దాసు లకు, కవులకు జాషువా సాహితీ పురస్కారాలను ముఖ్య అతిథి కృపాచారి అందజేశారు.

నందం అబద్ధయ్య, తోట పార్థసారథిలకు అభినందనలు

విశాలాంధ్ర-మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంక్షేమ సంఘం అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన నందం అబద్ధయ్య, సివిల్ సప్లై డైరెక్టర్‌గా నియమితులైన తోట పార్థసారథిని డాక్టర్ ఎంఎస్ఎస్ భవన్ టీడీపీ కార్యాలయంలో గురు వారం టీడీపీ సీనియర్ నాయకులు, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దానబోయిన సుందర్రావు యాదవ్ ఆధ్వర్యంలో పూల బొకే అందజేసి శాలువాతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కొల్లి వెంకటరామయ్య, పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, వాకా మాధవరావు, చావలి ఉల్లయ్య, మాజేటి వేణుగోపాలకృష్ణ, నవులూరు గ్రామ తెలుగు యువత నాయకులు తోట శ్రీనివాసరావు, బత్తుల నాగరాజు, రుద్రు సాంబయ్య, మర్రి ఏసుబాబు, రుద్ర బ్రహ్మయ్య, బైరుబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-తాడికొండ : తుఫాను వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం కార్యదర్శి కె.అజయ్ కుమార్ కోరారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ఆందోళన చేపట్టారు. ఆర్ఐకు వినతిపత్రం అందజేశారు. మినుము, వరి పంటకు మాత్రమే నష్టపరిహారం రాశారని, మిగిలిన పంటలకు కూడా నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు, బాణావతి భద్రయ్య, ఇమ్మడి రామారావు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర-దాచేపల్లి: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం కార్యాలయంలో జరుగుతుందని ఎంపీపీ కందుల జాను, ఎంపీడీవో పాలా రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సీజనల్ వ్యాధులు, తాగునీటి సమస్య తదితర అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. కావున సంబంధిత అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు విధిగా హాజరుకావాలని కోరారు.

లడ్డూ కల్తీ జరిగితే కచ్చితంగా చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తాము ఎంతో పవిత్రంగా భావించి పూజించి, భుజించిన స్వామి వారి లడ్డు అపవిత్రమైనది? జంతువుల కొవ్వు కలిపిన లడ్డు తిన్నామా? అంటూ దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది తిరుమల భక్తులు తీవ్ర ఆందోళనకు, ఆవేదనకు గురవుతున్నారని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అన్నారు. గురువారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లడ్డు కల్తీ జరిగి ఉంటే కచ్చితంగా చర్యలు తీసుకోవాలని, దోషులపై కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో చట్టం తన పని తాను చేయాలని అవగాహన సంస్థ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ పని చేయాల్సిన పాలకులు ఇతర మతాలను రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతూ మత సామరస్యత దెబ్బతీసేలా ప్రవర్తించడం సరికాదని హితవు పలికారు. దేశమంతా ఇంత చర్చ జరుగుతున్నా ఈ కల్తీ వ్యవహారంపై చట్టం, ముఖ్యంగా ఆలయ అర్చకులు, ఆలయ తనిఖీ నిపుణులు ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్థం కాకుండా ఉందన్నారు. జూలై 23న నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు ఇచ్చిన నివేదికను రెండు నెలలు ఎందుకు దాచిపెట్టారు? కేసు పెట్టారా? లాంటి సందేహాలు వెంటనే తీర్చాలని డిమాండ్ చేశారు. భక్తులకు కావాల్సింది మతోన్మాద చర్యలు కాదు.. సవాళ్లు, ప్రతి సవాళ్లు కాదని..దీక్ష..ప్రమాణాలు అసలే కాదు, నిజం కావాలని ఆయన అన్నారు.

ఆరోగ్య రంగంలో ఫార్మసిస్ట్ పాత్ర కీలకం

విశాలాంధ్ర-తెనాలి : ఎస్ఎన్ ఫార్మశీ కళాశాలలో ప్రపంచ ఔషధ నిపుణులు దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఇంటర్నేషనల్ ఫార్మస్యూటికల్ ఫెడరేషన్ ఇచ్చిన ఫార్మసిస్ట్స్ మీటింగ్ గ్లోబల్ హెల్త్ నీడ్స్ అంశంపై కళాశాల పరీక్ష విభాగం కో-ఆర్డినేటర్ డాక్టర్ వి.కోటిరెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వైద్యం చేసే డాక్టర్ రోగికి ప్రాణం పోస్తే, ఆ వైద్యానికి అమృతాన్ని పోసేవారు ఫార్మసిస్ట్ అని పేర్కొన్నారు. వైద్య, ఆరోగ్య రంగంలో కీలకమైన ఫార్మసిస్ట్ ప్రాధాన్యతను వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటరమణ మాట్లాడుతూ ఆరోగ్యరంగంలో ఫార్మసిస్ట్ పాత్ర కీలకమని తెలిపారు. విద్యార్థులకు పోస్టర్ కేస్ ప్రెజెంటేషన్ పోటిని నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్& కె.వెంకటరమణ, కళాశాల పరీక్ష విభాగం కో-ఆర్డినేటర్ డాక్టర్ వి.కోటిరెడ్డి, ఐపిఎస్ఎఫ్ మెంటార్స్ జి.నందగోపాలకృష్ణ, పి.భార్గవి, కళాశాల అధ్యాపక బృందం, ఫార్మసీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జీ తెలుగులో సరిగమప సీజన్ 16

ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ లాంచ్

విశాలాంధ్ర-గుంటూరు: జీ తెలుగు సరిగమప తన సరిగమప సీజన్ -16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ ఈ నెల 29న, సాయంత్రం 6 గంటలకు, అక్టోబర్ 6 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారమవుతుందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన గాయకులకు ప్రోత్సహించే లక్ష్యంతో డ్యాన్సింగ్, సింగింగ్ షోలతో మట్టిలో మాణిక్యాలను జీ తెలుగు గుర్తిస్తుందన్నారు. ఇందులో భాగంగానే విజయవంతంగా 15 సీజన్లు పూర్తి చేసుకున్న సింగింగ్ షో 'స రి గ మ ప' కొత్త సీజన్ ప్రారంభం కానుందన్నారు. ఈ సీజన్లో గాయనీ గాయకులు విలేజ్ వోకల్స్, సిటీ క్లాసిక్స్, మెట్రో మెలోడీస్ అనే మూడు జట్లుగా పోటీపడతారాన్నారు. ఈ జట్లకు మెంటర్లుగా రేవంత్, రమ్య బెహరా, అనుదీప్ దేవ్ నాయకత్వం వహిస్తారన్నారు. ఈ సీజన్ కు ఎనర్జిటిక్ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తుండగా, సంగీత దర్శకుడు కోటి, ప్రముఖ గాయని ఎస్పీ శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యామ్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించనున్నారు.

జీ తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్ - అనురాధ గూడూరు మాట్లాడుతూ, "యువ, అసాధారణ ప్రతిభావంతులకు ఎల్లప్పుడూ లాంచ్ ప్యాడ్ గా ఉన్న జీ తెలుగు సరిగమప సీజన్ 16 ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి సీజన్ మాదిరిగానే ఈ సీజన్లోనూ ప్రతిభావంతులైన గాయనీ గాయకులను ప్రోత్సహించడమే మా లక్ష్యమన్నారు. ఇప్పటికే మనం చూసిన ఎనర్జీ, ప్యాషన్, టాలెంట్ చెప్పుకోదగ్గవన్నారు. తమ కలలను నిజం చేసుకోవడమే కాకుండా లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చే ఓ వేదికను అందించడమే మా ఉద్దేశమన్నారు. ఈ సీజన్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటుందని ఆశిస్తున్నామంటూ ధీమా వ్యక్తం చేశారు.

PUBLIC NOTICE FOR CHANGE OF NAME

It is for general information that I, DALAVAI NAGA KALYAN CHAKRAVARTHI S/o. DALAVAI SUBBARAO R/o. QTR No-2043, 1st Floor, Old MIG Ramachandrapuram, Sangareddy, Telangana - 502032 declare that name of mine has been wrongly written as NAGAKALYAN CHAKRAVARTHI in my 10th class educational documents. The actual name of mine is DALAVAI NAGA KALYAN CHAKRAVARTHI which may be amended accordingly.

CHANGE OF NAME

I, RAHAMAN MOHAMMAD (Old Name), S/o. Mohammad Suleman, Resident of Door No.22-12-107, Voora Vari Street, Lalapeta, Guntur, Guntur District - 522003, Andhra Pradesh. I have changed my name as MOHAMMAD ABDUL RAHAMAN (New Name) S/o. Mohammad Suleman. Hereafter my name is known as MOHAMMAD ABDUL RAHAMAN (New Name) S/o. Mohammad Suleman.

మహారాజశ్రీ ఒంగోలు స్పెషల్ జిల్లా జడ్జివారి కోర్టులో

ఎం.వి.ఓ.పి.నంబర్. 97/2024 మరియు ఎం.వి.ఓ.పి.నంబర్.98/2024

ఎనిబెర చిన్న గురవయ్య మరొకరు -పిటీషనర్స్

మరియు

రాయక్రిష్ణ చైతన్య వగైరాలు - రెస్పాండెంట్స్

టు

ఆర్ 1: రాయ క్రిష్ణ చైతన్య తండ్రి. వెంకటేశ్వరరావు (లేటు) ఓనర్ ఆఫ్ ది కార్ ఏపీ 07 డివై 9499 డోర్ నెంబర్.2-7-21, స్తంభాల గరువు, మెయిన్ రోడ్, పట్టాభిపురం, గుంటూరు టౌన్, గుంటూరు జిల్లా-522006

పై కేసులో మీకు నోటీసు నిమిత్తం అనేక పర్యాయాలు రిజిస్టర్ పోస్టు ద్వారా, కోర్టు ద్వారా నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపరు ద్వారా మీకు నోటీసులు పంపించడమైనది. కావున మీరు 09-10-2024 తేదీన పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30గంటలకు స్వయంగా గాని, లాయర్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా:09-10-2024

పి గోవిందయ్య
పిటీషనర్స్ తరుపున న్యాయవాది

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటీ, కృష్ణనగర్, 2/1వ లైను, కీర్తి అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. 13రు కాపురస్తులు పాతూరి శ్రీమన్నారాయణమూర్తి గారి కుమార్తె పాతూరి దీపిక శ్రీవల్లి (సెల్: 79893 06372) అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం. P8707707 ఒరిజినల్‌ను ది.22-09-2024న నా ఇంటి వద్ద నుండి పట్టాభిపురం సెంటర్‌కు జిరాక్సు నిమిత్తం వెళ్లుచుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

దస్తావేజులు పోయినవి

దేవనబోయిన శౌరిరాజు నాయుడు, తండ్రి. థామస్ నాయుడు, డోర్ నెం. 12-25-11, కొత్తపేట, గుంటూరు సిటీ అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా, పెదకాకాని గ్రామ డి నెం : 436లో ఉన్న నా ఖాళీ స్థలం తాలూకు గుంటూరు రిజిస్ట్రార్ వారి ఆఫీసులో ది: 18-08-1983న రిజిస్టరు అయిన ఒరిజినల్ దస్తావేజు నెం: 7018/1983 మరియు దాని లింకు దస్తావేజు నెం: 936/1964 లు గుంటూరు సిటీ, కొత్తపేటలో నేను ఇల్లు మారుతున్న సందర్భంలో పోయినవి. కావున దస్తావేజులు ఎవరికైనా దొరికినచో ఈ కింది అడ్రస్‌లో అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. అట్లుకాక సదరు దస్తావేజులను ఉపయోగించి ఎవరైనా ఏ విధమైన అన్యాక్రాంతములు చేసిన యెడల నేను తీసుకొను చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయడమైనది.

దేవనబోయిన శౌరిరాజు నాయుడు,
డోర్ నెం: 12-25-11, కొత్తపేట
గుంటూరు, సెల్: 9848134049

డిజిటల్‌పై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-వినుకొండ: స్వచ్ఛతాహి సేవ 2024 భాగంగా గురువారం వినుకొండ పట్టణంలో స్వభావ స్వచ్ఛతా- సంస్కార్ స్వచ్ఛతా అన్న నినాదంతో సైబర్ స్వచ్ఛతా, డిజిటల్ స్వచ్ఛతా కార్యక్రమం మునిసిపల్ కమిషనర్ ఎం.సుభాష్ చంద్ర బోస్ నిర్వహించారు. పారిశుధ్య కార్మికులు డిజిటల్ పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని, ఫ్రాడ్ అప్లికేషన్స్ జోలికి వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దని, సెల్ వినియోగాన్ని వీలైనంతగా తగ్గించాలని పారిశుధ్య కార్మికులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, సచివాలయ శానిటేషన్ సెక్రటరీస్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఏడీగా పులివర్తి బాధ్యతలు

విశాలాంధ్ర-దాచేపల్లి: భూగర్భ గనుల శాఖ దాచేపల్లి సహాయ సంచాలకులుగా (ఏడీ) పులివర్తి ప్రకాష్ కుమార్ గురువారం ఉద్యోగ బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పని చేస్తున్న అశోక్ కుమార్ అమలాపురానికి బదిలీ అయ్యారు. దీంతో తిరుపతి నుంచి ప్రకాష్ కుమార్ ఇక్కడకు వచ్చి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయన్ను సాదరంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు.

28 నుంచి హజ్రత్ బాబావలీ దర్గా ఉర్సు

విశాలాంధ్ర-దాచేపల్లి: మండలంలోని కృష్ణా నదీ తీరానున్న తంగెడ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ కరీముల్లా షా ఖాదరి కాలేషా బాబావలీ దర్గాలో ఈ నెల 28 నుంచి రెండు రోజుల పాటు 87వ ఉర్సు గంథోత్సవం జరుగుతుందని ముజావరు ఎస్‌కెజీ ఖాదర్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగానే శనివారం ఉర్సు గంథోత్సవం, ఆదివారం దీపారాధన జరుగుతుందని చెప్పారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు, మహిళల కోసం తగిన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

అధికారులకు సత్కారం

విశాలాంధ్ర-వినుకొండ: నరసరావుపేట, వినుకొండ నుంచి బదిలీపై వెళ్తున్న విద్యుత్ అధికారులను గురు వారం కార్యాలయంలో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూని యన్ 1104 ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. నరసరావుపేటలో విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఎస్.శ్రీనివాసరావు, సిఆర్‌డిఏ, అమరావతికి, వినుకొండలో విద్యుత్ ఏడీఈగా పనిచేస్తున్న పి.కిరణ్ బాబు గుడివాడ రూరల్‌కు బదిలీపై వెళుతున్న సంద ర్భంగా వారిని యూనియన్ జిల్లా అధ్యక్షులు జిసిహెచ్ కొండలు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొండలు మాట్లాడుతూ అధికారులు క్రింది స్థాయి ఉద్యోగులకు పూర్తి సహకారం అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు మునయ్య, నిత్యానందం, రవికుమార్, బాలు, కోటి, రమేష్, సురేష్, లక్ష్మయ్య, వెంకటేష్, నాయక్, తదితరులు పాల్గొన్నారు.

28 నుంచి మార్కెట్ ఏర్పాటు

విశాలాంధ్ర-దాచేపల్లి: నగర పంచాయతీ ఆధ్వర్యంలో ఈ నెల 28, 29న రెండు రోజుల పాటు స్థానిక గ్రంధాలయం ప్రాంతంలో పట్టణ మార్కెట్ ఏర్పాటు చేస్తున్నట్లు చైర్ పర్సన్ కొప్పుల సుబ్బమ్మ, కమిషనర్ అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు. అందులో డ్వాక్రా సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శిస్తారు. వాటి అమ్మకాలు కూడా చేస్తారని చెప్పారు. కావున ప్రజలు, మహిళలు హాజరై ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుందాం : ఎంపీడీవో

విశాలాంధ్ర-దుర్గి: మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని, చెత్త ఎక్కడపడితే అక్కడ వేసే ఫెనాల్టీ వేస్తామని ఎంపీడీఓ జి.లక్ష్మీ నారాయణ గుప్తా అన్నారు. స్వచ్ఛత హీ సేవా-2024 కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రమైన దుర్గిలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బ్యాంకు వరకు విద్యార్థులు, అధికారులు, కూటమి నాయకులు ర్యాలీ చేపట్టారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో మానవ హారంగా నిలబడి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం-ఆరోగ్యాన్ని కాపాడుకుందాం, ప్లాస్టిక్ కవర్లు, టీ కప్పులు వాడకం వలన ఆరోగ్యం కోల్పోతాం అంటూ నినాదాలు చేశారు. స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేశారు. పారిశుధ్య కార్మికులతో కలిసి అధికా రులు, కూటమి నాయకులు రోడ్లను ఊడ్చి శుభ్రపరిచారు. ఈ కార్యక్ర మంలో అధికారులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, కూటమి నాయకులు సూరె కృష్ణ, కటకం రామారావు, శీలం గాలయ్య, అనంత రామయ్య, రుద్రా టల రవి, వెలిదండి శ్రీను, బోల్లేదుల శాంతి, భీమా అంజి, కార్యదర్శి క్రిష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: కేఎన్ఆర్ విద్యాసంస్థలలో విద్యార్థులకు ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యశాల సహకారంతో గురువారం కళాశాలలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పిఎస్ఆర్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ కోనేటి నరసింహారావు హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గురజాల నియోజకవర్గం పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేట్ కళాశాలలో విద్యాసంస్థలలో ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యశాల ధూళిపాళ్ళ వారి నేతృత్వంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిబిరంలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కళ్ళజోళ్ళు పంపిణీ, శస్త్ర చికిత్స అవసరమైన వారికి ఆర్థిక సహకారం అందించడం ముఖ్య ఉద్దేశం ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కేతనబోయిన హనుమంతరావు, పిడుగురాళ్ల బిజెపి పట్టణ కార్యదర్శి అత్తలూరి రాము, పిఎస్ఆర్ డిగ్రీ కళాశాల డైరెక్టర్స్ కోనేటి నరసింహారావు, బాడిశ మస్తాన్ రావు, గరికపాటి శంకర్రావు, మీడియా కోఆర్డినేటర్ కోటా బాబురావు, ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యశాల కోఆర్డినేటర్ బత్తుల మల్లేష్ తదితరులుపాల్గొన్నారు.

'పోషకాహారం'పై అవగాహన

విశాలాంధ్ర-అమరావతి : బాలింత, గర్భిణీలకు పోషక ఆహారంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు అమరావతి మండల ప్రజా పరిషత్ అధికారిని టి.పార్వతి వివరించారు. పోషక ఆహార మాసోత్సవాలు సందర్భంగా అమరావతి సెక్టార్ నందు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను గురువారం ఆమె సందర్శించారు ఈ కార్యక్రమానికి సూపర్ వైజర్ షేక్.పెద్ద హిమాంబి అధ్యక్షత వహించారు. అమరావతి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మేకల హనుమంతరావు అమరావతి సెక్టార్ నందు పోషక ఆహార మాసోత్సవాలు నిర్వహిస్తున్న అంగన్వాడి ఆశా కార్యాకర్తలను అభినందించారు అనంతరం ప్రదర్శనగా ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహార స్టాల్స్‌ను సందర్శించారు. కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్ షేక్. జాహోవెల్లా, సూపర్ వైజర్ సామ్రాజ్యం, అమరావతి సర్పంచి రాజేశ్వరి, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు, షేక్.జానీ, ఎన్. శేఖర్, అంగన్వాడి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

విశాలాంధ్ర-శావల్యాపురం: రైతాంగానికి కావాల్సిన ఎరువులు, పురుగు మందులు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే డీలర్లు, రైతుసేవా కేంద్రాలు, సొసైటీలలో విక్రయించాలని, అధిక ధరలకు విక్రయించినట్లు ఫిర్యాదు వస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని వినుకొండ ఏడీఏ బోయపాటి రవిబాబు అన్నారు. మండలంలోని వేల్పూరు సొసైటి ఎరువుల విక్రయాలను ఆయన అకస్మికంగా తనిఖీ చేసి దస్త్రాలు, ఎరువుల నిల్వలను గురువారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరైనా అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే రైతులు 8331056957 నంబర్ కి ఫిర్యాదు చేయాలని కోరారు. ఎఈఓ పూరేటి ఆశోక, సొసై టి సిఈఓ జాలాది నాగప్రసాద్, రైతులు సాదినేని కృష్ణ మూర్తి, దొడ్డా ఏడుకొండలు, మురళి పాల్గొన్నారు.

సీఏవీ ప్రసాద్ సంస్మరణ సభ

విశాలాంధ్ర-వినుకొండ: లయోలా స్కూల్ ఆడిటోరియంలో రిటైర్డ్ ఆర్జెడి కీర్తిశేషులు సీఏవీ ప్రసాద్ ప్రథమ సంస్మరణ సభ గురువారం జరిగింది. ఈ సభలో ఆయనతో చదువుకున్న పూర్వ విద్యార్థులు అనేకమంది పలు ప్రాంతాల నుంచి విచ్చేశారు. రిటైర్డ్ ఎంఈఓ పాలపర్తి విజయభాస్కర్, రిటైర్డ్ ఓఎన్జీసీ చీఫ్ మేనేజర్ డి.ఎస్.రాజ్ కుమార్, రిటైర్డ్ డిఇఓ కనుమూరు జాషువా, రిటైర్డ్ రిజిస్టార్ గంగవరపు జగజీవన్, ఎస్‌డివి. ప్రసాద్, రిటైర్డ్ డాక్టర్ మోహన్ రావు, రిటైర్డ్ హెడ్మాస్టర్ మంద జేమ్స్, వాట్ తదితరులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వి.భూషణం అధ్యక్షత వహించగా, రిటైర్డ్ బ్యాంక్ ఆఫీసర్ కె. వై. నాగయ్య, సమన్యాయ కర్తగా కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఏవి ప్రసాద్ సోదరుడు రిటైర్డ్ ఎంఈఓ సిహెచ్.జాన్ సుందర్ రావు కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలత కృపాకర్ స్వాగతం పలుకగా స్థానిక న్యాయవాది పిజె. లూకా వందన సమర్పణ చేశారు. రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ అచ్యుత రావు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

ఫుట్బాల్ పోటీలకు లయోలా స్కూలు ముస్తాబు

విశాలాంధ్ర-వినుకొండ: ఫుట్బాల్ పోటీలకు లయోలా హై స్కూల్ ముస్తా బవుతుంది. ఈనెల 28 నుండి 30వ తేదీ వరకు 68వ అంతర్ జిల్లాల స్కూల్ గేమ్స్ ఫుట్బాల్ టోర్నమెంట్ అండర్- 17 బాలబాలికలకు వినుకొండ లయోలా హైస్కూల్ నందు ఫుట్బాల్ రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతున్నాయని పలనాడు జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ ఎం.సురేష్ కుమార్ తెలిపారు. ఈ టోర్నమెంట్ నందు 13 జిల్లాల నుండి 520 మంది బాలబాలికలు, అన్ని జిల్లాల నుండి కోచ్ మేనేజర్లు పాల్గొననున్నారని, ఉచిత వసతి, భోజనాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటికే గుంటూరు జిల్లా జట్టు సాధన చేస్తుందని లయోలా ఉన్నత పాఠశాల యాజమాన్యం జ్ఞానదేవ్ ఫాదర్, హెచ్ఎం రవి ఫాదర్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, డిఇఒ ఎం.వెంక టేశ్వర్లు మార్గదర్శక మరియు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఈ టోర్నమెంట్ ఆర్గనైజేషన్ సభ్యులు బి.ఏడుకొండలు, పి.ఎలమంద, ఆర్.రాధాకృష్ణమూర్తి, వై.వి.చిరంజీవి రావు, జి.వీరాంజనేయులు, కే.రాజేష్, వినుకొండ జోన్ వ్యాయామ ఉపాధ్యాయులు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

ఆక్రమణలపై తహశీల్దార్ కన్నెర్ర

విశాలాంధ్ర-పెదకూరపాడు: రహదారులు కాలవలు ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తహశీల్దార్ మీసాల దానియేలు అన్నారు. పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం, ఎస్సీ స్మశానాలకు వెళ్లే రహదారులో ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇనుము తుక్కుగా మార్చే వ్యాపారం చేస్తూ రహదారుల పైకి చొరబడటంతో అ మార్గంలో వెళ్లేందుకు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని పాఠశాలలో కళాశాలలు, ఆస్పత్రికి వెళ్లే రోగులు తీవ్ర దుర్వాసనతో ముక్కు మూసుకొని వెళ్ళాల్సి వస్తుందంటూ వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో గురువారం పెదకూరపాడు సర్పంచ్ గుడిపూడి రాజు, కార్యదర్శి సుధారాణితో కలిసి రహదారి ఆక్రమణలను పరిశీలించారు. వ్యాపార నిర్వాహకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. రహదారిపై కాకుండా మరోచోట వ్యాపారం నిర్వహించుకోవాలని సూచించారు. రహదారి పక్కనే పశువుల వ్యర్థాలు దిబ్బలను ఉంచటం, ప్లాస్టిక్ వ్యర్థాలను రోడ్డు పక్కన పారబోయటం పై పంచాయతీ సిబ్బందిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తక్షణం దిబ్బలను అక్కడి నుంచి తొలగించేయాలని సూచించారు. ఆక్రమదారులకు నోటీసులు ఇవ్వాలన్నారు.

ప్రింటర్ అందజేత

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పేదల పిల్లలు చదువు కునే పాఠశాల అభివృద్ధికి ఇన్నర్ వీల్ క్లబ్ చేయూత అందిస్తుందని క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజిని చెప్పారు. గురువారం ఇన్నర్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో స్థానికి పసుమర్రు రోడ్ నున్న జీనత్ ఎడ్యుకేషన్ సెంటర్ ఉర్దూ స్కూలునకు రూ.12వేలు విలువ గల ఎక్స్‌రే ప్రింటర్ అండ్ స్కాన్ మిషన్‌ను క్లబ్ నెంబర్ పంగు లూరి ధనలక్ష్మి ఆర్థిక సహాయంతో అందించారు. స్కూలు ప్రిన్సిపాల్ ఖాలీద్ ఖాన్, స్కూలు సెక్రటరీ రహమాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పూల తోటల సందర్శన

విశాలాంధ్ర-దాచేపల్లి: గామాలపాడులో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా గురువారం అక్కడి పూల తోటలను ప్రాజెక్టు మేనేజరు అమల కుమారి, ఏఓ పాపకుమారి సందర్శించారు. ప్రకృతి వ్యవసాయం చేసి పండించిన బంతి పూల తోట, రసాయన ఎరువులతో సాగు చేసిన పూల తోటలకు ఉన్న దిగుబడి వ్యత్యాసాన్ని రైతులకు వివరించారు. పత్తిలో అంతర పంటల గురించి అవగాహన కల్పించారు.

గ్రామాలలో స్వచ్ఛతా హి సేవా

విశాలాంధ్ర-వినుకొండ రూరల్: నరగాయపాలెం, తిమ్మాయపాలెం గ్రామ పంచాయతీలలో స్వచ్ఛతా హి సేవ 2024లో భాగంగా పి.ప్రభాకర్ రావు, డి.డబ్ల్యు.ఎస్.సి కన్సల్టెంట్ జి.రమేష్ మాట్లాడుతూ ఒకసారి వాడి పడేసిన ప్లాస్టిక్ సంచులను కవర్లను, సీసాలను, వాటర్ బాటిల్స్ లను తిరిగి వాడకూడదని అలా వాడడం వల్ల వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని భూగర్భ జలాలకు నష్టం జరుగుతుందని అది మానవులకు,జంతువులకు, పక్షులకు కూడా చాలా ప్రమాదమని ప్రాణహాని అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ మిషన్ మండల కోఆర్డినేటర్ ప్రభాకర్ రావు, పంచాయతీ కార్యదర్శులు బి.ఏ.కె. జిలాని, ఎర్రయ్య, ఎస్ కే భాష, నారాయణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, సచివాలయ సిబ్బంది, పాఠశాల హెచ్ఎం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-శావల్యాపురం: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధుల నిర్ధారణకు చేస్తున్న రక్త పరీక్షలు, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, ఔషధాల సరఫరావంటి వాటిని, మతుకుమల్లి గ్రామంలో పరిసరాలను గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సీజన్ వ్యాధులు వేగంగా వ్యాప్తి చెందుతాయని తెలిపారు. చికెన్ గున్యా, డెంగ్యూ మలేరియా వంటి సీజన్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఎక్కువగా వస్తాయని అశ్రద్ధ చేస్తే ప్రాణా పాయం సంభవించే అవకాశం ఉందని, ఈ వ్యాధులు ప్రబలకుండా వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాల న్నారు. కాచి చల్లార్చిన నీటిని సేవించాలన్నారు. మురు గునీరు ఎక్కువ నిల్వ ఉండకుండా శుభ్రం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో హెల్తు సూపర్వైజర్ ఏడుకొండలు, ఎఎన్ఎం శ్రీలలిత, ఎంఎల్ హెచ్పి శంకర్ సింగ్, ఆశాలు పాల్గొన్నారు.

కూలిరేట్ల అగ్రిమెంట్ ఎరియర్స్ జీఓ విడుదల చేయాలంటూ నిరసన

విశాలాంధ్ర-పెదకూరపాడు : సివిల్ సప్లయిస్ ముఠా కార్మికులకు కూలి రేట్ల అగ్రిమెంట్ ఎరియ ర్స్‌తో కూడిన జీవోను వెంటనే విడుదల చేయాలని. రూటు ఆప్టిమేషన్ రద్దు చేయాలని, పెదకూరపాడు నియోజకవర్గ ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడు సివిల్ సప్లై గూడెం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ పని భద్రత కల్పించాలని, ప్రతి నెల పదో తేదీ లోపు నెల బిల్లులు చెల్లించాలని తదితర డిమాండ్లతో ఏఐటీయూసీ సివిల్ సప్లయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీ ఆందోళనలకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఆందోళనలో భాగంగా రెండవ రోజు పెదకూరపాడు ఎంఎల్ఎస్ పాయింట్‌లో నిరసన తెలియజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్ని, యాకోబు, రతన్ రాజు, అనిల్, కొండలరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ చిత్రకారులు పావులూరికి

డాక్టర్ కొండూరు సాహితీ పురస్కారం

విశాలాంధ్ర-తెనాలి : దర్శనాచార్య డాక్టర్ కొండూరు వీరరాఘవాచార్యులు సాహితీ పురస్కారాన్ని విజయవాడకు చెందిన ప్రముఖ చిత్రకారులు పావులూరి చిదం బరేశ్వరరావుకు ఆలపాటి కళావతి రవీం ద్రపీఠం వారు గురువారం అందజేశారు. తెనాలి శాఖాగ్రంథాలయం కవిరాజు త్రిపు రనేని భవనంలో జరిగిన కొండూరు 112వ జయంతి కార్యక్రమంలో సాహితీ వేత్తలు, కళాకారులు, అభిమానులు, కుటుంబ సభ్యులు సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ సభకు కళావతి రవీంద్ర పీఠం అధ్యక్షులు సహజకవి డాక్టర్ ఐనాల మల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. సభ కు శాఖాగ్రంథాలయం తెనాలి ప్రథమ శ్రేణి గ్రంథపాలకులు కావూరి రమాదేవి స్వాగతం పలుకుతూ సంస్థ ఉద్దేశాలను వివరించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కొండూరు వీరరాఘవాచార్యులు ధర్మనిధి సహాయ సహకారాలను అందించారని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా ఆంధ్రప్ర దేశ్ విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు ఆరికట్ల గోవర్ధనశాస్త్రి ప్రధాన వక్తగా పాల్గొని కొండూరు జీవిత విశేషా లను ఆయన సాహిత్యానికి చేసిన కృషిని వివరించారు. ఆలపాటి కళావతి రవీంద్ర పీఠం శాశ్వత సభ్యులు పావులూరి శ్రీనివా సరావు ప్రముఖ చిత్రకారులు పావులూరి చిదంబరేశ్వరరావును గురించి మాట్లా డుతూ ఆయన ఆంధ్రజ్యోతి గ్రూప్ ఆఫ్ పబ్లికేషన్‌లో ఆర్టిస్ట్‌గా ఎన్నో చిత్రాలను అందించారన్నారు. ఎన్నో కథలకు సీరియల్స్‌కు బొమ్మలు వేసి అందరి ప్రసం శలనందుకున్నారన్నారు. అదే రీతిలో టివి మీడియాలో ఆర్టిస్ట్‌గా పనిచేశారని మోరల్ స్టూడియో వారి వేమన పద్యాలకు యాని మేషన్ క్యారెక్టర్ బొమ్మలు, బ్యాగ్రౌండ్ డ్రాయింగ్, పొలిటికల్ సటైర్, యానిమే షన్ స్క్రిప్టుకు రూపకల్పన చేశారన్నారు. సినిమాలకు టైటిల్ రాయడం వీరి ప్రత్యే కతగా పేర్కొన్నారు. హైదరాబాద్, గోవా, బొంబాయి, ఢిల్లీ, కేరళ, బెంగుళూరు, కల కత్తా లాంటి పట్టనాలలో ఆర్ట్ గ్యాలరీలలో వీరి చిత్రాలు ప్రదర్శనకు నోచుకుని ప్రశం సలనందుకున్నారన్నారు. ఆయన ఎన్నో సంస్థలకు అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా సేవలందించారని చెప్పారు. ఎపి టూరిజం వారిచే తెలుగు రచన గురువు బాపు రమ ణల ప్రతిభా పురస్కారాలు పొందారని వారిని కొండూరు జయంతి సందర్భంగా సత్కరించడం తెనాలికి గ్రంధాలయానికి గర్వకారణంగా పేర్కొన్నారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఈఎల్వి అప్పారావు కొండూరు జీవిత విశేషాలను వివరిం చారు. సభలో గ్రంధాలయ అధికారిణి రమాదేవి అతిధులందరికి ఘన సన్మానం చేశారు. చిదంబరేశ్వరరావునకు సంస్థతో పాటు సాహితీ వేత్తలు, చిత్రకారులు, బంధుమిత్రులు శాలువాలతో, పట్టు వస్త్రా లతో ఘనంగా సన్మానించారు. కార్యక్ర మంలో చిత్రకారుడు బెల్లంకొండ వెంకట్, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షోభంలోనూ సంక్షేమం: జీవీ

విశాలాంధ్ర-ఈపూరు: సంక్షోభంలోనూ సంక్షేమ ఫలాలు అందిస్తున్న గొప్ప ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తవడంతో మండల కేంద్రమైన ఈపూరు గ్రామం నందు గురువారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై కూటమి నాయకులు పాల్గొని, ప్రభుత్వ ప్రగతిపై ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వంద రోజుల్లో అవ్వా,తాతలకు నెలకు రూ.4 వేలు పింఛన్, దివ్యాంగులకు నెలకు రూ.6 వేలు అందిస్తున్నామని వక్తలు తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి ప్రజల ఆస్తుల భద్రత కల్పించామని పేర్కొన్నారు. నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ ప్రకటన, అనేక మంది పేదల ఆకలి తీర్చుతున్న అన్న క్యాంటీన్‌ల ఏర్పాటు జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, టిడిపి జనసేన పార్టీ సమన్వయకర్త నాగ శ్రీను, రాయల్ జనసేన నాయకులు నిశంకర్ శ్రీనివాసరావు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

బహుజనుల రాజ్యాధికారంతోనే ఐలమ్మ ఆశయాలు నెరవేరుతాయి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : బహుజనుల రాజ్యాధికారం ద్వారానే ఐలమ్మ ఆశయాలు నెరవేరుతాయి అని సామాజిక కేంద్రం రాష్ట్ర కన్వీనర్, సీనియర్ హైకోర్టు న్యాయవాది వైకె అన్నారు. వీర వనిత చిట్యాల ఐలమ్మ(చాకలి ఐలమ్మ)129వ జయంతి సందర్భంగా గుంటూరు నగరంలోని చంద్రమౌళి నగర్‌లో ఆవిష్కరించిన ఆమె విగ్రహానికి దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వైకె మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ జీవిత చరిత్రను పాఠ్యశాలలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు మాట్లాడుతూ ఆమె జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రజక జన సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలని కొనియాడారు. సాదు మాల్యాద్రి, పాగళ్ళ ప్రకాష్, వేల్పూరి నరసింహారావు, డెన్నిస్ రాయ్, గంటా ప్రభుదాసు, విప్పర్ల ముత్తయ్య, కుమార్, వేంపాటి విజయలక్ష్మి, పట్టికూడి సాంబయ్య, వెంగలపాటి శివ సాయి కృష్ణ, తాళ్లూరు శ్రీను, రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తేవాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు : పెదకూరపాడులోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు నియోజకవర్గ స్థాయి సెలక్షన్స్ నిర్వహించినట్లు పీడీ నాగరాజు తెలిపారు. ఈ సంద ర్భంగా పెదకూరపాడు నియోజ కవర్గంలోని అచ్చంపేట, కోసూరు, అమరావతి, పెదకూరపాడు, బెల్లం కొండ మండల టీములు పాల్గొ న్నాయి. ఈ క్రీడలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి రమణ, అదేవిధంగా జీఆర్‌సికె డైరెక్టర్ రాము ప్రారంభించారు. క్రీడాకా రులు ఉన్నతంగా రాణించాలని కోరారు.

వీఐటీ వర్శిటీ యాజమాన్య తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

విశాలాంధ్ర-తుళ్లూరు: వీఐటీ వర్సిటీ వద్ద ఆందోళన విషయం తెలుసుకున్న తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అక్కడికి చేరుకున్నారు. విద్యార్థిని సాయి శ్రీయ మృతికి గల కారణాలు తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్న విద్యార్థిని తల్లిని లోపలికి రానీయకుండా అడ్డుకుంటున్న యూనివర్సిటీ యాజమాన్యం తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పార్టీ నాయకులతో కలిసి యూనివర్సిటీ లోపలికి వెళ్ళుతుండగా సెక్యూరిటీ గార్డులు అభ్యంతరం చెప్పారు. అయినా లెక్కచేయకుండా ఎమ్మెల్యే యూనివర్సిటీలోకి వెళ్లారు. విద్యార్థిని మృతిపై ఎందుకు విచారణ జరపడం లేదంటూ వీసీ కోటిరెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్సిటీ యాజమాన్యం తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. టీడీపీ మండల నాయకులు దనేకుల సుబ్బారావు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

తిరుమల లడ్డూ కల్తీపై దీక్ష

విశాలాంధ్ర-వినుకొండ: తిరుమల లడ్డూ కల్తీపై క్షమించమంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన సందర్భంగా దీక్షకు మద్దతుగా వినుకొండ జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగ శ్రీను రాయల్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు పట్టణంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం దీక్ష చేపట్టారు. లడ్డూ ప్రసాదంలో జంతు అవశేషాలు ఉన్నాయని తెలిసిన క్షణం తమ మనసు కలత చెందిందని, అందుకే దీక్ష చేపట్టినట్టు తెలిపారు. ఈ దీక్ష 7 రోజుల పాటు కొనసాగుతుందని ఆయన తెలిపారు. శ్రీవారి దర్శించిన తర్వాత ప్రాయశ్చిత్త దీక్షను విరమించనున్నట్లు తెలిపారు.

సామినేనికి స్వాగతం పలికిన జొన్న

విశాలాంధ్ర-తాడేపల్లి : జగ్గయ్యపేట మాజీ శాసనసభ్యులు సామినేని ఉదయభాను గురువారం డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలో చేరుతున్న సందర్భంగా తాడేపల్లిలోని వారధి వద్ద జనసేన నాయకులు జొన్న రాజేష్ ఘన స్వాగతం పలికారు. వీర మహిళలు సామినేని ఉదయభానుకు హారతి ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ర్యాలీగా జనసేన కేంద్ర కార్యాలయానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ జనసైనికులు పాల్గొన్నారు.

సరికొత్త ఆవిష్కరణలకు మార్గం సుగమం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నాన్ లీనియర్ అనాలిసిస్‌తో ఆవిష్కరణలను, పరిశోధనలను వేగంగా తీసుకెళ్లటంతో పాటు ఖచ్చితత్వం కలిగించి, సరికొత్త ఆవిష్కరణలకు మార్గం సుగమం చేస్తుందని ఇటలీలోని పొలిటెక్నికో డి టోరినో డాక్టర్ శాంటో బెనర్జీ అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని డిపార్ట్మెంట్ ఆఫ్ మేథమ్యా టిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగం, సెర్బ్‌ల సంయుక్త ఆధ్వ ర్యంలో 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ నాన్-లీనియర్ అనా లిసిస్ అండ్ సైంటిఫిక్ కంప్యూటింగ్ (ఐసీఎన్ఏ ఎస్సీ-2024)' అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వ హించనున్న అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌ను హైబ్రిడ్ మోడ్‌లో (ఆన్‌లైన్ అండ్ ఆఫ్‌లైన్) గురువారం ఘనంగా ప్రారంభిం చారు. అనంతరం 'ఐసీఎన్ఏఎస్సీ-2024'కు సంబంధిం చిన ప్రత్యేక సంచికను విడుదల చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ శాంటో బెనర్జీ మాట్లాడుతూ నాన్ లీనియర్ విశ్లేషణ సాంకేతికత, ఇంజనీరింగ్ సమస్యల పరిష్కారం కోసం ఉపయోగపడుతుందన్నారు. లీనియర్ పద్ధతులతో సాధ్యం కాని సమస్యలను ఇది అర్థం చేసుకుని వాటిని పరిష్కరించడానికి సహకరిస్తుందన్నారు. ఉదాహరణకు, వాతావరణ మార్పులపై లేదా భూకంపాలను అంచనా వేసే విషయాలలో నాన్ లీనియర్ అనలిసిస్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఎన్ఐటీ దుర్గాపూర్ ప్రొఫెసర్ సమర్జిత్ కర్ మాట్లాడుతూ సైంటిఫిక్ కంప్యూటింగ్‌ను ఉపయోగించడం వలన పెద్ద గణనలతో పాటు సంక్లిష్ట సిమ్యులేషన్లతో కఠినమైన ఇంజనీరింగ్, శాస్త్రీయ పరిశోధనలు వేగవంతం చేయవచ్చునన్నారు. ఇది ఆస్ట్రోఫిజిక్స్ నుంచి మెటీరియల్ సైన్స్ వరకు విస్తృతంగా ఉపయోగపడుతుందన్నారు. ఐఐటీ ధన్‌బాద్ ప్రొఫెసర్ శ్రీనివాసరావ్ పెంట్యాల మాట్లాడుతూ సైంటిఫిక్ కంప్యూటింగ్ సాఫ్ట్‌వేర్ ఉపయోగించి చాలా ఎక్కువ గణనలను, డేటా విశ్లేషణను తక్కువ సమయంలోనే చేయవచ్చునన్నారు. ఇది పరిశోధనలకు, పరిశ్రమలకు ఖర్చును తగ్గించడంతో పాటు పరిశోధనల వేగాన్ని పెంచుతుందని అన్నారు. పాండిచ్చేరి యూనివర్సిటీ ప్రొఫెసర్ తిరుపతి రావ్ పాడి, టాంజానియాలోని యూనివర్సిటీ ఆఫ్ డొడోమా అధ్యాపకులు డాక్టర్ జి.శ్రీనివాసరావు, అలహాబాద్‌లోని ఎమ్ఎన్ఎన్ఐటీ ప్రొఫెసర్ శివ్ దత్ కుమార్, ఐఎస్ఐ కోల్‌కత్త ప్రొఫెసర్ అరుప్ కుమార్ దాస్, సిక్కిం మణిపాల్ యూనివర్సిటీ అధ్యాపకులు డాక్టర్ అసిత్ సాహ ప్రసంగించారు. ఈ కాన్ఫరెన్స్‌లో వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచి 500 మందికి పైగా అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొని వారి పరిశోధనా పత్రాలను ప్రచురించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

పేదరికం లేని రాష్ట్రమే ధ్యేయం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: నవ్యాంధ్రప్రదేశ్‌ను పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కల అని మాజీమంత్రి, టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. చిలకలూరిపేట ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా సమావేశాన్ని నిర్వహించారు. ప్రపంచంలో భారత్‌ను ఆర్థికంగా బలోపేతమైన దేశంగా తీర్చిదిద్దాలని ప్రధాని మోదీ, ఇక్కడేమో ఏపీని స్వర్ణాంధ్రగా రూపొందించాలని సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. దీంట్లో భాగంగా ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. చిలకలూరిపేటను విడదల కుటుంబం సర్వనాశనం చేసిందని, సర్వం అవినీతి మయం చేశారని ఎద్దేవా చేశారు.

వార్డుల్లో కమిషనర్ పర్యటన

విశాలాంధ్ర-పొన్నూరు: మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు గురువారం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించారు. ఎస్‌పిపి రోడ్డు లోని డ్రెయిన్, శానిటేషన్ పనులను పరిశీలించారు. 10,11 వార్డుల్లో పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ పారిశుద్ధ్యం, త్రాగునీరుపై ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు. ఆయన వెంట సచివాలయ సిబ్బంది ఉన్నారు.

మానవత్వం చాటుకున్న ఎస్పీ

విశాలాంధ్ర-మంగళగిరి : ద్విచక్ర వాహనంపై వెళ్తూ జారిపడి గాయాలపాలైన భార్యాభర్తలను ఆటోలో హాస్పటల్‌కు తరలించిన మంగళగిరి రూరల్ ఎస్సై సీహెచ్.వెంకట్ గురువారం మంగళగిరి మండలం పెద్ద వడ్లపూడి గ్రామంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న భార్యాభర్తలు వాహనం అదుపు తప్పి కింద పడటంతో గాయాలపాలయ్యారు. అటుగా వెళ్తున్న రూరల్ ఎస్సై గమనించి వారిని ఆటోలో ఆసుపత్రికి తరలించారు. ఆయనను వారి కుటుంబ సభ్యులు, వడ్లపూడి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

గాన గంధర్వుడు ఎస్పీ బాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : బాలసుబ్రమణ్యం తెలుగువాడిగా పుట్టడం తెలుగువాళ్లు చేసుకున్న పూర్వ జన్మ సుకృతమని ప్రముఖ నాటక రచయిత బీవీ రామ్‌కుమార్ అన్నారు. 16 భాషల్లో పాటలు పాడిన ఘనుడు ఎస్పీ బాలు అని కొనియాడారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో ఎస్పీ బాలు వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి అవగాహన మనమూ పాడుదాం! రండి !బృంద సభ్యులు నివాళులర్పించారు. అనంతరం రామ్‌కుమార్ మాట్లాడుతూ తెలుగు భాష సౌందర్యం బాలసుబ్రమణ్యం గాత్రంలో పరవళ్లు తొక్కుందని, తెలుగు భాష తల్లి నిండుదనం ఆయన ప్రతీ పలుకులో తొణికిసలాడుతుందని అన్నారు. సంగీత విద్వాంసులు పి.మొగిలి మాట్లాడుతూ పాట కోసమే పుట్టిన గొంతు..పాటకోసమే అనుక్షణం తపించిన గొంతు..పాటను హిమాలయాలంత ఎత్తుకి నిలబెట్టిన గొంతు బాలూదన్నారు. గాయనీ, గాయకులు రవిచంద్ర, కమలకుమారి, మణి, రాజశేఖర్, మధుసూధనరావు బాలు పాడిన గీతాలు ఆపించారు.

అగ్రగణ్యుడిగా ఎదిగిన మహాకవి జాషువా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సమాజంలో బాధితుడి నుంచి సమాజంలో అగ్రగణ్యుడిగా ఎదిగిన మహాకవి గుర్రం జాషువా అని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్)అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్ అన్నారు. గురువారం నగరం పాలెంలోని మహాకవి గుర్రం జాషువా విగ్రహం వద్ద జాషువా కళా పీఠం ఆధ్వర్యంలో 'జాషువా సాహిత్యం-జీవితం' అనే అంశంపై సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాకవి గుర్రం జాషువా ఆకలి, అంటరానితనం అనుభవించినందున ఆయన దిగువ స్థాయి వ్యక్తి దృక్పథం నుంచి సమాజాన్ని దర్శించి కవిత్వాన్ని రాశారని తెలిపారు. అంటరానితనం పాటించే అప్పటి సమాజంలో ఆయన బాల్యం కష్టంగా గడిచిందని, ఉన్నత విద్య కోసం జాషువా తెలుగు, సంస్కృత భాషల్లో పండితుడిగా, ఉభయ భాషా ప్రవీణ డిప్లొమా పొందారన్నారు. మాజీమంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద్ మాట్లాడుతూ గుర్రం జాషువా ఒక కవిగానే గాక తెలుగు భాషా సాంస్కృతిక ప్రతినిధి అని కొనియాడారు. జాషువా పద్యాలు పండితులే గాక పామరులు కూడా అలవోకగా పాడగలడం జాషువా గొప్ప దనమని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయవాది గద్దం ఎలీషా మాట్లాడుతూ గుర్రం జాషువా జీవితాన్నే సాహిత్యంగా మలచారని తెలిపారు. ఈ సభకు తెనాలి ప్రభుత్వ సహాయక న్యాయవాది శుద్దపల్లి సుకుమార్ అధ్యక్షత వహించారు. ఈ సభలో మహిళా న్యాయవాది పరిశపోగు అపర్ణాదేవి, మాదారాధ, సోపాటి రమేష్, పద్య నాయకులు ఎనుబరి చంద్రపాల్, జెట్టి బాబురావు, గుర్రాల వెంకటేశ్వర్లు, ప్రముఖ హార్మోనిస్ట్ సలీంబాబు, హైకోర్టు న్యాయవాది గద్దం ఎలీషాలను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోట మోహనరావు, కందుల ప్రసాదరావు, దాసరి జాన్‌బాబు, అత్తోట జోసెఫ్, ఎనుబరి వెంకటరత్నం, నిర్వాహకులు పుసులూరి విజయ్ కుమార్, గోనె లూథర్‌పాల్, న్యాయవాది వీరమణి తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించాలి: ఆరేటి

విశాలాంధ్ర-పొన్నూరు : బియ్యం గోదాం హమాలీలకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలంటూ నిడుబ్రోలులోని సివిల్ సప్లయిస్ గోడౌన్‌ల వద్ద సివిల్ సప్లయిస్ కార్మికులు గురువారం కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకొని ధర్నా నిర్వహించారు. ధర్నాకు యూనియన్ అధ్యక్షులు పులుగు విద్యాసాగర్ అధ్యక్షత వహించగా ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు ఆరేటి రామారావు మాట్లాడుతూ బియ్యం గోదాంలో పని చేసే ముఠా కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ లేకపోవుట వలన చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఎటువంటి క్లైంలు రావడంలేదని, 58 సంవత్సరాలు నిండి 10 సంవత్సరాల పిఎఫ్ పూర్తి అయిన వారికి పెన్షన్ రావలసివుండగా రావటం లేదని ఆయన పేర్కొన్నారు. పౌరసరఫరాలశాఖలో పీఎఫ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోడం లేదని, ముఖ్యంగా రెండేళ్ళ కొకసారి జరిగే అగ్రిమెంట్ ప్రకారం కూలి రేట్లు పెంపు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. 2024 జనవరి 1వ తేదీ నుంచి అమలు చేయవలసి ఉండగా ఇంతవరకు పట్టించుకోవడం లేదన్నారు. తక్షణం కూలీ పెంపుదల జీవోను విడుదల చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సొంత గోదాములు నిర్మించి ఆగో దాములలో హమాలీలకు భోజనం త్రాగునీరు ఏర్పాటు చేయాలని. హమాలీలకు యూనిఫాం, కుట్టుకూలి ఇవ్వాలని, దసరా పండుగ అడ్వాన్స్ పెంచాలని, డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వల్లూరు మధు, తుమాటి రాజు, చిలుమూరి చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవుల్లోనూ ముస్లింలకు దక్కని న్యాయం: ఖాజావలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నామినేటెడ్ పదవుల భర్తీలోనైనా టీడీపీ ప్రభుత్వం ముస్లింలకు న్యాయం చేస్తుందని నమ్మారని, కానీ ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పదవుల జాబితా చూస్తే ముస్లింలకు న్యాయం జరగలేదనిపిస్తుందని ముస్లిం హక్కుల పోరాట సమితి (ఎంహెచ్‌పీఎస్)రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాజావలి ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రకటించిన జాబితాలో కేవలం ముస్లింలకు ఒకే ఒక్క పదవి అదీ కూడా వివాదాల్లో ఉన్న వక్ఫ్‌బోర్డు చైర్మన్ పదవి అంట కట్టారని దుయ్యబట్టారు. కేవలం చైర్మన్ పదవి ప్రకటిస్తే సరిపోదని, ఇందులో న్యాయపరమైన చిక్కులు కూడా ఉన్నాయని ఆయన ఆరోపించారు. శాసనసభ ఎన్నికలలో ముస్లింలకు కేవలం మూడు స్థానాలు మాత్రమే టీడీపీ కేటాయించిందని, అయినప్పటికీ ముస్లింలంతా టీడీపీ వైపు నిలబడి ఎన్నికలలో టీడీపీకి విజయాన్ని చేకూర్చే దిశగా కృషి చేశామన్నారు. అయితే పదవుల పంపిణీల్లో ముస్లింలకు అన్యాయం చేయుట మంచిది కాదని హితవు పలికారు. శాసన మండలి సభ్యులైన రామ చంద్రయ్య, ఇక్బాల్ తమ పదవులకు రాజీనామా చేసి టీడీపీలో చేరి పని చేస్తుంటే వారిలో రామ చంద్రయ్యకు తిరిగి శాసనమండలి స్థానం కేటాయించి ఇక్బాల్‌కు మొండి చెయ్యి చూపటం దేనికి సంకేతమని ఖాజావలి ప్రశ్నించారు.

న్యాయవాదులపై ఉక్కు పాదం మోపేందుకు కేంద్రం కుట్ర

విశాలాంధ్ర-సత్తెనపల్లి: కేంద్ర ప్రభుత్వం న్యాయవాదులపై ఉక్కు పాదం మోపేందుకు కుట్ర పన్ని కేంద్రం ప్రత్యేక చట్టాలు తీసుకోస్తుందని, మెరుగైన "న్యాయవాదుల రక్షణ చట్టం" ఏర్పాటు కోసం భవిష్యత్తులో తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అందులో భాగంగానే గురువారం, శుక్రవారం కోర్టు విధులను బహిష్కరణ చేపట్టామని సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంబాల అనిల్ కుమార్ పేర్కొన్నారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నరిసేటివేణుగోపాల్ మాట్లాడుతూ దాడులు జరగకుండా నివారించి, పరిరక్షించే చట్టాలు తీసుకురాకుండా న్యాయవాదులనే ఇబ్బంది పెట్టే చట్టాలు కేంద్రం ప్రభుత్వం రూపొందించటం హేయమైన చర్య, తక్షణమే "న్యాయవాదుల రక్షణ చట్టం" తీసుకురావాలని డిమాండ్ చేసారు. ఆందోళనా కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పూజల వెంకట కోటయ్య, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పాటిబండ్ల రవి, ప్రధాన కార్యదర్శి మన్నెం వెంకటేశ్వరావు, సీనియర్ న్యాయవాదులు చలువాది చిన్న సత్యనారాయణ, బోడపాటి లక్ష్మీ చెన్నయ్య, కాకర్ల నాగ వెంకట హరిబాబు, జొన్నలగడ్డ విజయ్ కుమార్, ఊటుకూరి పాపారావు, జూపల్లి శేషయ్య, బూతుకూరి రామిరెడ్డి, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, చిన్నం మాణిబాబు, బొక్క సంగీత రావు, గంటా వెంకట శివ, చావ బాబురావు, వడియాల పాపారావు,ఆకుల నాగార్జున, తప్ప హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ శతజయంతి ఉత్సవాలకు సిద్ధం కండి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సీపీఐ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని ఆ పార్టీ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. ఉత్సవాలను పురస్కరించుకుని నగరంలోని అన్ని డివిజన్‌లలో పార్టీ పతాకాలను ఏర్పాటు చేయాలని సూచించారు. దానిలో భాగంగా స్థానిక 41వ డివిజన్ స్వర్ణభారతి నగర్ నల్లపాడు పోలీస్ స్టేషన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సీపీఐ జెండాను మాల్యాద్రి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ కారణంగా తొలగించిన జెండా దిమ్మెలను బాగు చేసుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. నాయకుల స్థూపాలు, కార్మిక చిహ్నాలను శుభ్రం చేయాలన్నారు. వంద సంవత్సరాల కాలంగా పార్టీ చేసిన పోరాటాలు, సాధించిన విజయాలు, పార్టీ చరిత్ర ప్రజలకు తెలియజేయడంతో పాటు అమరులను స్మరించుకునే కార్యక్రమాలను చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరావు, 41వ డివిజన్ కార్యదర్శి డాక్టర్ చేపర్తి కృష్ణారావు, మధ్యవర్తుల సంఘం కార్యదర్శి దుపాటి వెంకటరమణ, టి.కృష్ణ, సద్గుణరావు, డేవిడ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

పోరాట స్ఫూర్తికి ప్రతీక ఐలమ్మ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: వీరనారి చిట్యాల (చాకలి) ఐలమ్మ అంటేనే పోరాట స్ఫూర్తికి ప్రతీక అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గల్లా మాధవి కొనియాడారు. గురువారం జిల్లా టిడిపి కార్యాలయంలో గుంటూరు జిల్లా బిసి విభాగం ఆధ్వర్యంలో భూపోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వ హించారు. చిట్యాల ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే, టీడీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలం గాణ రైతాంగ పోరాటంలో ఆమె చూపిన తెగువ మనం దరికి ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్, రాష్ట్ర బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి మల్లె ఈశ్వరరావు, సింహాద్రి కనకాచారి, కంచర్ల శివరామయ్య పాల్గొన్నారు.

హిందూ దేవాలయాలపై దాడి చేసిన వారిని శిక్షించాలి : కన్నా

విశాలాంధ్ర-సత్తెనపల్లి: తిరుమల లడ్డు అపచార దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సత్తెనపల్లి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నుండి కూరగాయల మార్కెట్ వద్ద గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వరకు పాదయాత్ర కార్యక్రమం ప్రారంభించి, అనంతరం సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి వారి మహాలడ్డు ప్రసాదంలో వినియోగించిననేతిలో జంతువులు కొవ్వు పదార్థాలు వాడి హిందువులు మనోభావాలు దెబ్బతీసినటువంటి దోషులను కఠినంగా శిక్షించాలని, స్వామివారి సేవలను వ్యాపార ధోరణిలో ఆలోచించి స్వామి వారి దేవస్థాన పాలనను అన్యమతస్తులు నిర్వహించి అపవిత్రం చేసినందుకు దోషులను విచారించి కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో భక్తులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ 50 వసంతాల లోగో, పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) 50 వసంతాల లోగో, పోస్టర్‌ను గురువారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో డి టి ఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య,రిటైర్డ్ ఆర్.ఐ.ఓ ఎస్ .రాజారావు, పి.డి.ఎస్.యు జాతీయ కన్వీనర్ ఎం. రామకృష్ణ ఆవిష్కరించారు.1974 అక్టోబర్ లో ఏర్పడిన పిడి ఎస్ యు 2024 అక్టోబర్ నాటికి 50 ఏళ్ళు నిండిన సందర్భంగా దేశ వ్యాప్తంగా విప్లవ విద్యార్థి ఉద్యమాల స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ భవిష్యత్తు ఉద్యమం కర్తవ్యా లను రూపొందించుకునే లక్ష్యంతో సభలు సమా వేశాలు నిర్వహించాలని విద్యార్థి లోకానికి పిలుపు ఇచ్చారు. శాస్త్రీయ విద్య లక్ష్యంగా విద్యార్థుల హక్కుల కోసం రాజీలేని లేని పోరాటాలను నిర్వహి ంచిందన్నారు. ఉద్యమానికి పునాది రాయిగా ఉస్మానియా అరుణ తార అణు భౌతిక శాస్త్రంలో గోల్డ్ మెడలిస్ట్ జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, వరహాలు, రంగవల్లి, నీలం రామచంద్రా రెడ్డి వంటి నేతలను రాజ్యం, మతోన్మాద శక్తులు కలిసి హత్య చేసాయి.ఆనాటి శ్రీకాకుళ, గోదావరి లోయ, నక్సల్ బరి మరియు ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాల ప్రేరణతో దోపిడీ, పీడన లేని సమాజం కోసం విముక్తి పోరాటాల్లో ప్రగతిశీల విద్యార్థులు ఉద్య మాల వైపు అడుగులు వేసారు. అందరికీ అందుబాటులో ఉండే విద్య కొరకు ఏర్పడిన పిడిఎస్ యు తమ లక్ష్యానికి అనుగుణంగా రాజీలేని పోరాటాలను నిర్వహి స్తుంది. 50 వసంతాల సందర్భంగా విద్యార్థులను చైతన్యం చేయడానికి కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ ఎం డి రఫీ అధ్యక్షత వహించగా జాతీయ నాయ కుడు యు.గనిరాజు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్ తెలం గాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. సాంబ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.భాను ప్రసాద్,నగర నాయకులు సిరి చంద్, విష్ణు, నాగరాజు, బి.సిద్దు, రాష్ట్ర కోశాధికారి రూపశంకర్,తదితరులు పాల్గొన్నారు.

కొనకళ్లను సత్కరించిన మంత్రి కొల్లు

విశాలాంధ్ర బ్యూరో- మచిలీపట్నం : రాష్ట్ర ప్రభుత్వం కొనకళ్ళ నారాయణరావును ఆర్టీసీ చైర్మన్‌గా నియమించిన నేపథ్యంలో గురువారం ఉదయం రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర నగరంలోని కొనకళ్ళ స్వగృహానికి వెళ్లి శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. కొనకళ్ల నారాయణరావు పార్లమెంట్ సభ్యునిగా రెండు పర్యాయాలు పనిచేసి రాష్ట్రానికి, జిల్లాకు మంచి గుర్తింపు తీసుకొచ్చారని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, అబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రశంసించారు. నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు నారాయణరావును మార్కెటింగ్ కమిటి మాజీ చైర్మన్ గోపు సత్యన్నారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, స్థానిక ప్రముఖులు బండి రామకృష్ణ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

25 కే పి డి 3 దసరా వేడుకలకుముస్తాబవుతున్న కూచిపూడి దేవాలయం.

25 కే పి డి 3ఏ.(ఇన్‌సెట్) శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారు

14వ ఆల్ ఇండియా రైల్వే ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : 14వ ఆల్ ఇండియా రైల్వే ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో దక్షిణ మధ్య రైల్వే (ఎస్సీఆర్) జట్టు స్వర్ణం గెలుచుకుంది.విజయవాడ డివిజనల్ ఉద్యోగుల అద్భుత విలు విద్య నైపుణ్యాన్ని ఆకట్టుకునే ప్రదర్శనలో దక్షిణ మధ్య రైల్వే జట్టు ఈనెల 23 నుండి 25 వరకు చిత్తరంజన్ లోకోమోటివ్ వర్క్స్ (సిఎల్‌డబ్ల్యు)లో జరిగిన 14వ ఆల్ ఇండియా రైల్వే ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది.ఇందులో ప్రధానమైన కాంపౌండ్ టీమ్ ఈవెంట్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న నలుగురు ఆటగాళ్లు విజయవాడ డివిజన్‌కు చెందినవారు కావటం విశేషం.పర్సనల్ బ్రాంచ్‌లో ఆఫీస్ సూపరింటెండెంట్ వై. చరణ్ రెడ్డి,ఎలక్ట్రికల్ ట్రైన్ లైటింగ్‌లో హెల్పర్ జి.బాజీ నాగుల్ మీరా, బుకింగ్ సూపర్‌వైజర్ ఎస్.తిరుమలై కుమార్,రైలు మేనేజర్ జె. గంగా మోహన్ అసాధారణ ప్రతిభను ప్రదర్శించటంతో ఈ విజయం లభించింది.దేశవ్యాప్తంగా ఉన్న బలమైన పోటీదారులను అధిగమించారు. సెమీఫైనల్స్ ఫైనల్స్ రెండింటి లోనూ వారి అత్యుత్తమ ప్రదర్శన స్పష్టంగా ప్రదర్శించారు. ఫైనల్ ఈవెంట్‌లో ఎస్సీఆర్ 218/240 స్కోరుతో నార్త్ వెస్టర్న్ రైల్వే (ఎన్‌డబ్ల్యూఆర్)ని ఓడించి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది.కాంపౌండ్ టీమ్ టాలెంట్‌లో స్వర్ణం సాధించడంలో విజేత జట్టు కృషిని విజయవాడ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ. పాటిల్ కొనియాడారు. దక్షిణ మధ్య రైల్వే జోన్‌కు కీర్తి ప్రతిభ కనబరిచిన డివిజన్‌కు చెందిన మా ఆర్చర్లను చూసి గర్విస్తున్నామని పేర్కొన్నారు. వారి కృషి, జట్టుకృషి, అంకితభావం జాతీయ స్థాయిలో ఫలించా యని, యువ క్రీడా ప్రతిభకు స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారు. విజయవాడ డివిజన్ సీనియర్ డిపిఓ, వల్లేశ్వర బి. తోకల ఈ అద్భుతమైన విజయాన్ని సాధించిన డివిజనల్ ఆర్చర్స్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామాన్ని ఇంటిపేరుగా మార్చుకున్న నరసయ్య : ఉమా

విశాలాంధ్ర-కంచికచర్ల: ఎన్టీఆర్ జిల్లా, నందిగామ నియోజకవర్గం కంచికచర్ల మండలం గని ఆత్కూరు గ్రామంలో నరసయ్య విగ్రహ విష్కరణ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు స్థానిక నేతలతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనమాట్లాడు తూ స్వర్గీయ దేవినేని వెంకటరమణకి తంగిరాల ప్రభాకర్‌రావుకి ఎంతో ప్రాణంగా కష్టాల్లో, సుఖాల్లో ఎప్పుడూ పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయి నా గ్రామంలో అందరినీ కలుపుకొని ఏకతాటిపై నడిపించిన వ్యక్తి నరసయ్య త్కూరు ని తెలుగుదేశం పార్టీకి కంచుకోట చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది.పార్టీ ఆవిర్భా వం నుండి సొసైటీ అధ్యక్షులుగా సర్పంచ్ గా పనిచేస్తూ ఎన్ని కష్టాలు ఉన్న ఆర్థిక ఇబ్బందులు వచ్చిన పార్టీ కోసం ప్రాణం పెట్టారు. గ్రామం నడి బొడ్డులో కొమ్మినేని నరసయ్య లాంటి మహనుభావుల విగ్రహాలు పెట్టు కోవడం సంతోషించదగ్గ విషయం 164 సీట్లతో అత్యధిక మెజారిటీతో కూటమి కి ప్రజలు మద్దతు పలికారు చంద్రబాబు నాయకత్వంలో మన రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం జరగాలి,పోలవరం ప్రాజెక్టు పూర్తి అవ్వాలి, మన ప్రాంతం గ్రామా లు బాగుపడాలని ప్రజలందరూ ఏకతాటిపై కొచ్చి కూటమికి మద్దతు కలిపారు.చంద్రబాబు అనుభవం రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళు తుంది.ప్రతినెల 1వ తేదీ పేదవాడి దగ్గరికి 4 వేల పెన్షన్ వెళుతుంది. దీపావళికి మాటిచ్చిన ప్రకారం గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా ఇవ్వబోతున్నాం.రాబోయే రోజుల్లో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేసే దిశగా కూటమి ప్రభుత్వం ముందు కెళుతుంది వరదల్లో ఇంటిని వదిలేసి కలెక్టర్ కార్యాలయంలో బస్సులో ఉండి సమీక్షించి ప్రతి ఏరియా తిరు గుతూ 15 రోజుల్లో నష్టపరిహారం 602 కోట్లు గ్రామాల్లోకి పంపించిన ఘనత నారా చంద్రబాబునాయుడు ది చింతలపూడి గోదావరి నీళ్లు రాబోయే రోజుల్లో నాగార్జునసాగర్ కాలువల్లో పడి కీసర బ్రిడ్జి వద్ద గోదావరి తల్లి కృష్ణమ్మల్లో కలుస్తుందని నాగార్జునసాగర్ కాలువ ల్లోకి గోదావరి నీళ్లు వస్తే వీరులపాడు కంచికచర్ల మండలం సస్యశ్యామ లమవుతాయి.

పివిపి స్క్వేర్‌లో టూ-వీలర్ ఎక్స్ఛేంజ్, లోన్ మేళాను నిర్వహిస్తున్న శ్రీరామ్ ఫైనాన్స్

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ గ్రూప్ యొక్క ఫ్లాగ్‌షిప్ కంపెనీ, సెప్టెంబర్ 28, 29, 2024 తేదీలలో విజయవాడలోని పివిపి స్క్వేర్‌లో ఆన్-గ్రౌండ్ టూ-వీలర్ ఎక్స్ఛేంజ్ మరియు లోన్ మేళాను నిర్వహించనున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. హీరో, సుజుకి, టీవీఎస్, యమహా, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి ఓఇఎం లు ఈ ఎక్స్ఛేంజ్ లోన్ మేళా కోసం శ్రీరామ్ ఫైనాన్స్‌తో భాగస్వామ్యం చేసుకున్నాయన్నారు. శ్రీరామ్ ఫైనాన్స్ నుండి టూ-వీలర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్, ఇది రుణ ఆమోద ప్రక్రియను వేగవంతం చేస్తుందన్నారు. విజయవాడ మరియు పరిసర ప్రాంతాల నివాసితులకు లోన్ మేళాలో అందుబాటులో ఉంటుందన్నారు. వినియోగదారులు www.shriramfinance.in లేదా శ్రీరామ్ వన్ యాప్‌లో ప్రాథమిక సమాచారాన్ని అందించడం ద్వారా కస్టమర్‌లు పూర్తి లోన్ బ్రేక్‌డౌన్‌తో కూడిన వోచర్‌ను అందుకుంటారన్నారు. ఎలిజబెత్ వెంకటరామన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మార్కెటింగ్, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ మాట్లాడుతూ "పండుగ సీజన్ కొత్త వాహనాల కొనుగోలుకు షాపింగ్‌హోహోకు అనుకూలమైన సమయంలో శ్రీరామ్ ఫైనాన్స్ వాహనాల ఎక్స్ఛేంజ్ లోన్ మేళాను నిర్వహిస్తోందన్నారు. ఇది కస్టమర్‌లు కొత్త ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేసే అవకాశాన్ని అందిస్తోంది లేదా ఇప్పటికే ఉన్న వాటిని మార్చుకునే అవకాశాన్ని అందిస్తోందన్నారు.

3 నుంచి శరన్నవరాత్రి మహోత్సవాలు

విశాలాంధ్ర-కూచిపూడి : నాట్యక్షేత్రమైన కూచిపూడి శ్రీ రామలింగే శ్వర స్వామి దేవస్థానంలో అక్టోబర్ 3 నుంచి 10వ తారీకు వరకు నాట్యాచార్యుల ఇలవేల్పు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్స వాలు నిర్వహిస్తున్నట్లు ఆ దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు పేర్కొన్నారు. 13న అమ్మవారికి లక్ష కుంకుమార్చన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పది రోజులు శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారు విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై వెలిసిన శ్రీ కనకదుర్గ అమ్మవారికి నిర్వహించే మాదిరిగానే బాలా త్రిపుర సుందరి అమ్మవారి కూడా వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిచ్చే రీతిలో దేవస్థానం అర్చకులు పెనుమూడి సతీష్ కుమార్ శర్మ, పూర్ణచంద్రశేఖర శర్మ, రాకేష్ శర్మలు విశేషాలంకారాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు అమ్మ వారికి శ్రీ చక్రార్చన, బాల పూజలు,లలితా సహస్రనామార్చనలు,దేవి ఖడ్గమాలస్తోత్రపారా యణ మంత్రపుష్పాది కార్యక్రమాలను జోశ్యుల కార్తికేయ శర్మ (గుడివాడ), చండీ హోమం శిష్టా శ్రీమన్నారాయణ శర్మ (మచిలీపట్నం), శ్రీ రామలింగేశ్వర స్వామికి మాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకములు చింతలపాటి రామకృష్ణ (ఉయ్యూరు) నిర్వహిస్తారని పాలకమండలి పేర్కొంది. ప్రతిరోజు బాలకుమారి పూజలు,సువాసిని పూజలు,శ్రీ చక్రార్చన, శ్రీ లలితా పరమేశ్వరిసువాసిని పూజలు, సహస్ర నామ కుంకుమార్చనలు నిర్వహిస్తారని పాలకమండలి పేర్కొంది.

శ్రీకాకుళం గ్రామానికి పూర్వ వైభవం తెస్తా : ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్

విశాలాంధ్ర-ఘంటసాల: రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ నియోజకవర్గానికి కేటా యించే అభివృద్ధి నిధులు ప్రతి పైసా సద్వినియోగం చేసి నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి చేస్తామని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ఇది మంచి ప్రభుత్వం గ్రామ సభ జరిగింది. కూటమి నాయకులు కొండవీటి కృష్ణమూర్తి, తాడికొండ సాయికృష్ణ, నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతాలు చేశారు.

అన్న క్యాంటీన్‌లో కొడాలి సోమసుందరావు కుటుంబం వితరణతో భోజనాలు

విశాలాంధ్ర - గుడివాడ : ప్రముఖ సాహితీవేత్త కొడాలి సోమసుందరావు, విజయలక్ష్మి దంపతుల కుమారుడు సాయికృష్ణ పుట్టినరోజును పురస్కరిం చుకొని గురువారం ఫ్రెండ్స్ ప్రోగ్రెస్ ఫ్రెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుడివాడ ఏజికె సెంటర్లోని అన్నా క్యాంటీన్లో పేదలకు అన్నదానం నిర్వహిం చారు. పుట్టినరోజులు పేరుతో ఆడంబరాలకు పోకుండా కొడాలి సాయికృష్ణ కుటుంబ సభ్యులు డిఆర్‌బి ప్రసాద్, సీతామహలక్ష్మి దంపతులు పేదలకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని ఫ్రెండ్స్ ప్రోగ్రెస్ ఫ్రంట్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. బివివి భానుచందర్, నవభారత్ ఖాది స్టోర్ అధినేత గఫార్, గాదె మోహన్‌బాబు, చుండి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విద్యార్థులు క్రీడల్లో రాణించాలని తద్వారా మంచి భవితను సొంతం చేసుకోవచ్చని హిందూహైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ నారాయణరావు అన్నారు. ఎస్ జి ఎస్ అండర్ 19 బాల బాలికల హ్యాండ్‌బాల్, చెస్ సెలక్షన్స్ కేబీఎన్ కళాశాల ఆవరణలో గురువారం జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభకు డాక్టర్ నారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అండర్-19 వయస్సు కలిగిన వారందరూ క్రీడల్లో మంచి ఉత్సాహాన్ని ప్రదర్శించాలన్నారు. తద్వారా రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. క్రీడల్లో రాణించటం ద్వారా శారీరక ధృడత్వంతో పాటుగా మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అటువంటి అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సూచించారు. సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ కే నారాయణరావు మాట్లాడుతూ అండర్ -19కు సంబంధించి జిల్లా నుంచి గతంలో ఎంపికైన విద్యార్థులు అనేక విజయాలను అందుకున్నారని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికై జాతీయ స్థాయికి సైతం ఎదిగారని వివరించారు. ఆ విధమైన స్ఫూర్తిని అంది పుచ్చుకోవాలని సూచించారు. సభకు కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ పీఎల్ రమేష్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ తమ కళాశాల విద్యతో పాటుగా క్రీడల్లోనూ మంచి ప్రాత్సాహాన్ని అందిస్తుందన్నారు. చెస్‌కు అంతర్జాతీయ ర్యాంకర్ పీ జ్యోతికిరణ్ ఆర్బిటర్‌గా వ్యవహరించగా, హ్యాండ్‌బాల్‌కు కళాశాల క్రీడా విభాగాధిపతి డీ హేమచంద్రరావు ఆధ్వర్యంలో సెలక్షన్స్ కొనసాగాయి. రెండు విభాగాల్లో ఎంపికైన విద్యార్థులు త్వరలో జరిగే రాష్ట్ర స్థాయిలో స్కూల్ గేమ్స్‌లో పాల్గొంటారని వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, కేబీఎన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ విజయబాబు, ఫైన్ కళాశాల డైరెక్టర్ టీ నరేంద్ర, పీబీ సిద్దార్ధ జూనియర్ కళాశాల పీడీ మార్కండేయులు తదితరులు ప్రసంగించారు.

దేవస్థానంలో శరన్నవరాత్ర ఉత్సవరాటను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రావి

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక కొత్తపేటలోని శ్రీ విజయదుర్గ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్న వరాత్ర ఉత్సవరాట ప్రతిష్టను గురువారం మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు ప్రారంభించారు. 7వవార్డు కొత్తపేటలో వేంచేసియున్న శ్రీ విజయదుర్గ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల ఉత్సవ రాట ప్రతిష్ట వేడుకలు శాస్త్రోక్తంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు, టిడిపి నాయకులు చేకురి జగన్మోహన్‌రావు అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవరాటను ప్రతిష్ఠించారు. రావి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ఈ ఏడాది శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరగాలని, అమ్మవారిని ప్రార్థించారు. అమ్మవారి కృపా కటాక్షాలు ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. రాట ప్రతిష్ట కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, కొత్తపేట యూత్ సభ్యులు, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

వరద ముంపు ప్రాంతాల రైతాంగాల రుణాలు రీ షెడ్యూల్ చేయాలి : యంద్రపల్లి

విశాలాంధ్ర-నందిగామ రూరల్ న్యూస్ : వరద బాధితుల రైతన్నల స్వల్పకాలిక రుణాలను రీ షెడ్యూల్ చేయాలని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్య నిర్వహణ కార్యదర్శి యంద్రపల్లి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదలకు దెబ్బతిన్న వ్యవసాయ పంటలకు బుధవారం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సుమారు 281 కోట్ల రూ. అందించటం రాష్ట్రం లోనే ఓ గొప్ప కార్యక్రమంగా పేర్కొన్నారు మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా వరదలు వర్షాల కారణంగా 1.17 ఎకరాల్లో పంట నష్టం జరుగగా 1.87 వేల మంది రైతులు నష్టపోయినట్లు అధికారులు గుర్తించారని ఎన్నడూ లేని విధంగా 15 రోజుల్లో నష్టపరిహారాన్ని రైతన్నలకు నేరుగా అందించిన ఘనత ఒక్క చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. శ్రీరాం రాజగోపాల్ (తాత య్య), నంది గామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఎప్పటికప్పుడు రైతులకు అందుబాటులో ఉంటూ రైతులకు నష్టపరిహారం చెల్లింపు ప్రక్రియ గురించి అధికారులకు పలు ఆదేశాలు ఇస్తూ నియోజకవర్గంలో రైతులకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.

సోనీ ఇండియా నుంచి ఎండీఆర్-ఎం1 క్లోజ్డ్ మానిటర్ స్టూడియో హెడ్‌ఫోన్లు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సోనీ ఇండియా ఎండీఆర్-ఎం1 రిఫరెన్స్ క్లోజ్డ్ మానిటర్ హెడ్‌ఫోన్‌లను విడుదల చేసింది. ఇది సంగీత సృష్టికర్తలు, ఆడియోఫిల్స్, సౌండ్ ఇంజనీర్ల కోసం రూపొందించబడింది. ఏ వాతావర ణంలోనైనా తాము విన్న సంగీతాన్ని ఉత్పత్తి చేయడానికిఇది ఉపయోగపడు తుంది. ఈ హెడ్‌ఫోన్‌లు అధిక సౌండ్ ఐసోలేషన్‌తో క్లోజ్డ్ అకౌస్టిక్ స్ట్రక్చర్‌ను కలిగి ఉంటాయి. ప్రత్యేకంగా అభివృద్ధి చేయబడిన డ్రైవర్, తేలికపాటి, సౌకర్య వంతమైన డిజైన్‌తో వినియోగదారులు స్టూడియోలో ఉన్న ట్లుగా వారి స్వంత పరిసరాలను సృష్టించుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఎండీ ఆర్-ఎం1హెడ్ ఫోన్‌లు స్టూడియో సౌండ్ క్వాలిటీని అత్యంత సౌలభ్యం, విశ్వ సనీయతతో మిళితం చేస్తాయి. ప్రత్యేక ఆవిష్కరణ ఆఫర్‌గా, అక్టోబర్ 31 వరకు ఎండీ ఆర్-ఎం1 హెడ్‌ఫోన్‌లు రూ. 17,990తగ్గింపుధరతోఅందుబాటులో ఉన్నాయి.

సమస్య పరిష్కారం చేసిన ఎమ్మెల్యేకు సత్కారం

విశాలాంధ్ర-ఘంటసాల: గ్రామైక్య సంఘం అసిస్టెంట్ల వేతన సమస్య పరిష్కారం చేసిన అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదును వీఓఏలు ఘనంగా సత్కరించారు. గురువారం ఘంటసాల గ్రామసభకు వచ్చిన ఎమ్మెల్యేకు వీఓఏ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి నాని ఆధ్వర్యంలో ధన్యవాదములు తెలిపి సత్కరించారు. కార్యక్రమంలో మండల ప్రతినిధులు సరళ, పుష్ప, నాగమణి, కోటమ్మ, రజిని, పాప, మండల వీఓఏలు పాల్గొన్నారు.

జీతెలుగులో సరిగమప సీజన్ 16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ లాంచ్

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట: జీ తెలుగు సరిగమప తన సరిగమప సీజన్ -16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ ఈ నెల 29న, సాయంత్రం 6 గంటలకు, అక్టోబర్ 6 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారమవుతుందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన గాయకులకు ప్రోత్సహించే లక్ష్యంతో డ్యాన్సింగ్, సింగింగ్ షోలతో మట్టిలో మాణిక్యాలను జీ తెలుగు గుర్తిస్తుందన్నారు. ఇందులో భాగంగానే విజయవంతంగా 15 సీజన్లు పూర్తి చేసుకున్న సింగింగ్ షో 'స రి గ మ ప' కొత్త సీజన్ ప్రారంభం కానుందన్నారు. ఈ సీజన్లో గాయనీ గాయకులు విలేజ్ వోకల్స్, సిటీ క్లాసిక్స్, మెట్రో మెలోడీస్ అనే మూడు జట్లుగా పోటీపడతారాన్నారు. ఈ జట్లకు మెంటర్లుగా రేవంత్, రమ్య బెహరా, అనుదీప్ దేవ్ నాయకత్వం వహిస్తారన్నారు. ఈ సీజన్ కు ఎనర్జిటిక్ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తుండగా, సంగీత దర్శకుడు కోటి, ప్రముఖ గాయని ఎస్పీ శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యామ్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించనున్నారు. జీ తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్ - అనురాధ గూడూరు మాట్లాడుతూ, "యువ, అసాధారణ ప్రతిభావంతులకు ఎల్లప్పుడూ లాంచ్ ప్యాడ్ గా ఉన్న జీ తెలుగు సరిగమప సీజన్ 16 ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి సీజన్ మాదిరిగానే ఈ సీజన్లోనూ ప్రతిభావంతులైన గాయనీ గాయకులను ప్రోత్సహించడమే మా లక్ష్యమన్నారు. ఇప్పటికే మనం చూసిన ఎనర్జీ, ప్యాషన్, టాలెంట్ చెప్పుకోదగ్గవన్నారు. తమ కలలను నిజం చేసుకోవడమే కాకుండా లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చే ఓ వేదికను అందించడమే మా ఉద్దేశమన్నారు. ఈ సీజన్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటుందని ఆశిస్తున్నామంటూ ధీమా వ్యక్తం చేశారు.

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సౌమ్య

విశాలాంధ్ర- నందిగామ: ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో స్వర కెఎంఆర్ యూనివర్సల్ ఆసుపత్రి నందు ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక శాసన సభ్యులు శ్రీమతి తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి ప్రారంభిం చారు. స్వర కెఎంఆర్ యూనివర్సల్ ఆస్పత్రి విభాగం ఆధ్వర్యంలో నూతనంగా మోకాళ్ళ మార్పిడి మరియు హృదయ వ్యాధుల ఉచిత అవగాహన వైద్య శిబిరాన్ని గురువారం నాడు ప్రారంభించి, అక్కడ అందించే వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని సూచించారు. ఉచిత అవగాహన వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీ యమన్నారు. స్వర కెఎంఆర్ యూనివర్సల్ హాస్పిటల్ సిబ్బందికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. స్థానిక పట్టణ పార్టీ నేతలు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): విజయవాడ వాంబేకాలనీ లోని మాతృదేవో భవ వృద్ధా శ్రమంలో అన్న దానం నిర్వహిం చారు. డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో వీరవెంకటరావు జ్ఞాపకార్ధం వారి కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలిన కిషోర్ దంపతులు, సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మదేశం వసంత్ కుమార్, కార్యదర్శి కొండాయగుంట రాము, ఇమ్మానేని కృష్ణప్రసాద్, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ముస్లిం మైనారిటీల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమని టీడీపీ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లా అన్నారు. విజయవాడ పార్లమెంట్ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు తమీమ్ అన్సర్ ఆధ్వర్యంలో గురువారం విజయవాడ గణపతిరావురోడ్డులోని ఖిద్మత్ ఘర్ కార్యాలయంలో చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఫతావుల్లా మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారన్నారు. మజీద్ ఇమామ్‌లకు రూ.10వేలు, మౌజన్‌లకు రూ.5వేలు గౌరవం వేతనం, అలాగే మజీద్ ఖర్చులకు రూ.5వేలు మంజూరు చేయడం జరిగిందన్నారు. హజ్ యాత్రకు వెళ్లే వారి కోసం రూ.1లక్ష రూపాయలు ప్రభుత్వ రాయితీ ప్రకటించడం, హజ్ హౌస్ నిర్మాణం త్వరగితిన పూర్తి చేస్తామని ప్రకటించడం రాష్ట్ర ముస్లిం సోదరులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ముస్లిం సమాజం మొత్తం ఇది మంచి ప్రభుత్వం అని కితాబు ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జహెద్, రజావుల్లా, సయ్యద్ కరీముల్లా, తాజుద్దీన్, సహిద్, వాజిద్, ఖాన్, ప్రభాకర్, మొబీన్, షబ్బీర్, రియాజ్, శంకర్, ఇబ్రహీం, ఫిరోజ్, కరీముల్లా, మల్లేశ్వరి, ముంతాజ్, నసీమా, హసీనా తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐపీలపై వైట్‌ఓక్ క్యాపిటల్ ఏఎంసీ నివేదిక

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఎస్ఐపీలను మార్కెట్ సైకిల్ ఎగువన ప్రారంభించడం లేదా దిగువన ప్రారంభించడంలలో ఏది మంచిది? అనే శీర్షికతో వైట్‌ఓక్ క్యాపిటల్ ఏఎంసీ ముసుపటి ఎస్ఐపీ నివేదికను కొనసాగిస్తూ, కంపెనీ ఎస్ఐపీపై మరింత వివరంగా నివేదించింది. మార్కెట్ సైకిల్ దిగువన ప్రారంభమైన ఎస్ఐపీలకు రాబడి శాతం స్వల్పంగా ఎక్కువగా ఉన్నప్పటికీ, ఎగువన ప్రారంభమైన ఎస్ఐపీలకు రూపాయి టర్మ్ (వెల్త్ క్రియేషన్)లో సంపూర్ణ లాభం చాలా ఎక్కువగా ఉండటం గమనార్హం. ఎస్ఐపీను ఆలస్యంగా ప్రారంభించడం వల్ల దీర్ఘకాలంలో కాస్ట్ ఆఫ్ డిలే భారీగా ఉంటుంది. మార్కెట్ దిగువ స్థాయికి చేరుకోవడానికి ఎంత ఎక్కువ సమయం పడుతుందో, మిగిలిన అన్ని విషయాలను స్థిరంగా ఉంచే కాస్ట్ ఆఫ్ డిలే" అంత ఎక్కువగా ఉంటుంది. మీరు ఎగువన ప్రారంభించారా లేదా దిగువన ప్రారంభించారా అనే దానితో సంబంధం లేకుండా రాబడి శాతం యొక్క స్వల్ప వ్యత్యాసం కూడా దీర్ఘకాలికంగా తొలగిపోతుంది. గత పనితీరు భవిష్యత్తులో నిలకడగా ఉండవచ్చు లేదా ఉండకపోవచ్చు. అలాగే భవిష్యత్తు రాబడులకు గ్యారంటీ కాదు. ఇండెక్స్ పనితీరు స్కీమ్ పనితీరును సూచించదు. అని సదరు నివేదిక వెల్లడించింది.

పై జామ్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో అమెజాన్ ఇండియా ఎకో హ్యాకథాన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, పై జామ్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఎకో హ్యాకథాన్‌ను ప్రారంభించినట్లు అమెజాన్ ఇండియా ప్రకటించింది. ప్రధానమంత్రి 'లైఫ్' క్యాంపెయిన్‌తో సమలేఖనం చేయబడిన ఈ హ్యాకథాన్, సాంకేతికత, సృజనాత్మకత ద్వారా పర్యావరణ సమస్యలను పరిష్కరించే వారిగా విద్యార్థులను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, జమ్మూ కాశ్మీర్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, మధ్యప్రదేశ్, ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడు, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటకతో సహా 14 రాష్ట్రాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు పాఠశాల విద్యార్థులు పాల్గొనేందుకు ఆహ్వానించబడ్డారు.